ANDHRA JYOTI, VIJAYAWADA, Regd No. A 375, ★★★ Telephone: 1343.

చందారేట్లు

	ఎంబోర్డ్‌లు రు. నయా పై	పోస్టర్‌లు రు. నయా పై
సంవత్సరానికి	28 00	31 00
ఆరు మాసాలకు	14 00	13.50
మూడు మాసాలకు	7 00	7 90
ఒక మాసానికి	2 40	2 65

మేనేజింగ్ మేనేజర్, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334 విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు సకాలంలో చేసియివ్వగలము
మరిన్నిటికు త్రింగి విచారించుడు ప్రాసెస్ :
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

123250

సంపుటి 2 :: సంచిక 43 | విజయవాడ, ఆగస్టు 12, 1961 శనివారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

దాద్రా, నగర్ హవేలీల విలీనీకరణకు లోకసభలో బిల్లు

ఆరేళ్లక్రితం పోర్చుగల్ నుంచి విముక్తమైన ప్రాంతాలను కేంద్ర పాలనక్రిందికి తీసుకొనివస్తూ రాజ్యాంగానికి సవరణ

తమ చిరకాలవాంఛ సఫలమైనందుకు వరిష్ఠ పంచాయతీ అధ్యక్షుని హర్ష ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

పోర్చుగల్ అధీనం నుంచి విముక్తమైన దాద్రా, నగర్ హవేలీలు నేటినుంచి చట్టరీత్యా కూడా ఇండియాలో అంతర్భాగాలుగా విలీనంచేస్తూ లోకసభలో ఒక బిల్లును నేడు ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

ఈ ప్రాంతాలను విలీనం చేయడానికి వీలుగా రాజ్యాంగానికి ఒక సవరణ బిల్లును, పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం కల్పించడానికి మరొక సవరణబిల్లును విదేశాంగవ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమేనన్ హర్షధ్వానాల మధ్య ప్రవేశపెట్టారు.

విముక్తి పొందిన ప్రాంతాలనుంచి వచ్చిన వరిష్ఠ పంచాయతీ ప్రతినిధివర్గం ప్రత్యేకాహుతుల గ్యాలరీనుంచి లోకసభ కార్యక్రమాన్ని వరిశీలించింది.

దాద్రా, నగర్ హవేలి ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతాల జాబితాలో చేర్చడానికి వీలుగా రాజ్యాంగానికి ఈ సవరణ బిల్లును ప్రతిపాదించారు. ఈ విముక్తిపొందిన ప్రాంతాలు ఇండియాలో ఏడవకేంద్రపాలిత ప్రాంతంగా వుంటాయి. ఆ ప్రాంతం అభివృద్ధికి ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రెసిడెంట్‌కు ఈ బిల్లువల్ల అధికారాలు లభిస్తాయి.

ఇండియాలో విలీనమవ్వాలని వరిష్ఠ పంచాయతీ 1961 జూన్ 12 వ తేదీ చేసిన తీర్మానానికి అనుగుణంగా ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

1955 వ సంవత్సరంలో పోర్చుగల్ పాలన నుంచి విముక్తిపొందిన ఈ ప్రాంతం స్థానిక ప్రజలు ఎన్నుకొన్న పంచాయతీచే పరిపాలించ బడుతున్నది.

పార్లమెంట్‌లో ఈ ప్రాంతాలకు ప్రాతినిధ్యమివ్వడానికి ప్రతిపాదించిన రెండవబిల్లు ఆ ప్రాంతం పరిపాలనకు, దానికి సంబంధించిన ఇతర విషయాలకు కూడా అవకాశం కలిగిస్తుంది.

దాద్రా, నగర్‌హవేలీ ప్రాంతాలలో ప్రస్తుతం పరిపాలనాబాధ్యతలను నిర్వహిస్తున్న వరిష్ఠ పంచాయతీ నేటినుంచి తన బాధ్యతలను కేంద్రప్రభుత్వానికి స్వాధీనపరుస్తుంది.

ప్రస్తుతం అమలులోవున్న చట్టాలు, స్థానికాధికారులు విధించిన సుంకాలు, వాటికి ప్రత్యామ్నాయచర్యలు తీసుకొనేవరకు అమలులో వుంటాయి.

ఈ బిల్లు ప్రకారం దాద్రా, నగర్ హవేలి ప్రాంతాలు కేంద్రప్రభుత్వం పేర్కొన్న తేదీనుంచి బొంబాయి హైకోర్టు అధికారంలో వుంటాయి.

వరిష్ఠ పంచాయతీలో వచ్చే ఖాళీలను భర్తీచేయడానికి సంబంధించిన ఎంబంధనలను రూపొందించడానికి ఈ బిల్లు కేంద్రప్రభుత్వానికి అధికార మిచ్చింది. ఈ నిబంధనలను పార్లమెంట్‌లో ముందు ప్రవేశపెట్టాలి.

ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఈ ప్రాంతానికి 18 లక్షల రూపాయల ఆదాయంగా ఖర్చు 11 లక్షల రూపాయలు. మిగులు ఏడు లక్షల రూపాయలు.

వరిష్ఠ పంచాయతీ అధ్యక్షుని హర్షం

ఈ బిల్లుపై దాద్రా, నగర్ హవేలీ ప్రాంతాల పంచాయతీల కేంద్రసంస్థ అధ్యక్షుడు శ్రీ జయంత్ దేశాయి ఈ విధంగా వ్యాఖ్యానించారు:

"దాద్రా, నగర్ హవేలీలు నేటి నుంచి ఇండియాలో విలీనమైనందుకు మేము గర్విస్తున్నాము మేము ఎప్పుడూ ఇండియాలో అంతర్భాగంగానే భావించాము.

"అయితే సాంకేతికంగా వున్న అవరోధాలు కూడా నేడు తొలగిపోయాయి మా ప్రాంతం విముక్తి పొందినప్పటినుంచి ఇండియాలో విలీనం కావాలని కోరుతున్నాము. మేము కన్నకలలు నేడు ఫలించాయి"

ఈ బిల్లులు లోకసభలో ప్రవేశపెట్టడాన్ని పరిశీలించడానికి దాద్రా నగర్‌హవేలీనుంచి 21 మంది సభ్యుల ప్రతినిధివర్గం శ్రీ జయంత్ దేశాయి నాయకత్వాన ఇక్కడకు వచ్చింది.

వరిష్ఠ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దేశాయి, తదితర సభ్యులు ఆ ప్రాంతపాలకుడు శ్రీ కె. జి. బద్దానితోపాటు నేడు తాత్కాలిక ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకొన్నారు. ఈ ప్రతినిధివర్గం ఈ నెల 14 వ తేదీన ప్రధాని నెహ్రూను కలుసుకొంటుంది.

దాద్రా, నగర్ హవేలీ ప్రాంతంలోవున్న 72 గ్రామాలు ఎన్నుకొన్న ప్రతినిధులతో వరిష్ఠ పంచాయతి ఏర్పడింది ఈ గ్రామాలకు మొత్తం వది పంచాయతీలు వున్నాయి ఈ కొత్త కేంద్రపాలిత ప్రాంతం మొత్తం జనాభా 62 వేలు.

మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం విదేశాలలో తమ రెండు మాసాల పర్యటన ముగించుకొని ఆగస్టు 10 వ తేదీన మద్రాసు చేరుకున్నారు.

గోవాలోని రాజకీయ ఖైదీలు

పోర్చుగల్‌కు పంపడంపై ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11—గోవాలోని భారతీయులైన రాజకీయ నిర్బంధితులను పోర్చుగల్‌కు పంపడం గురించి నిన్న లోకసభలో సభ్యులు సమాచారాన్ని తెలపవలసిందిగా కోరారు.

ఈమధ్యనే గోవా సందర్శించిన సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రధాన కార్యదర్శి భారతీయ రాజకీయ నిర్బంధితుడు శ్రీ మోహన్ లక్ష్మణ్ రణదేవు గోవానుంచి లిస్బన్‌కు పంపడం జరిగిందన్న విషయాన్ని ధ్రువపరిచారని ప్రధాని శ్రీ నెహ్రూ లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు

అరబ్ రిపబ్లిక్ దౌత్యకార్యాలయం ద్వారా లిస్బన్‌కు భారత ప్రభుత్వం అధికారిక తెలియజేసిందని ప్రధాన మంత్రి అన్నారు.

శ్రీ రణదేను కొంత ఆహారాన్ని, దుస్తులను జెనీవాలోని రెడ్‌క్రాస్ సంస్థ అంతర్జాతీయ సంస్థద్వారా ప్రభుత్వం పంపినదని ఆయన వెల్లడిచేశారు.

శ్రీ డి. సి. శర్మ అడిగిన మరొక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ, మార్చి 26 వ తేదీన భారతదేశాన్ని ఆశ్రయంకోరిన ఇద్దరు పోర్చుగీసు సైనికులకు ఆశ్రయం ఇవ్వడానికి నిరాకరించినట్టు తెల్పారు.

విభిన్న ప్రకటనలు చేయడంవల్ల వారికి ఆశ్రయాన్ని నిరాకరించడం జరిగిందని, మే 17 వ తేదీన వారిని తిరిగి గోవాకు పంపారని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

మరొక కీన్యా నాయకుడు రిచర్డ్ ఓనెకోపై నిషేధాజ్ఞల రద్దు

నైరోబి ఆగస్టు 11—రిచర్డ్ అబియుగ్ ఓనెకోపై గల నిర్బంధాలను తొలగిస్తున్నట్టు కీన్యా ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

కీన్యా జాతీయ నాయకుడైన జోమో కెన్యాటాతోపాటు ఓనెకోపై కూడా ఒక ప్రత్యేక ప్రదేశంలోనే నివాస మేర్పరచుకోవాలని లోగడ ఆంక్ష విధించడం జరిగింది.

ఓనెకో తిరిగి రాజకీయాలలో ప్రవేశించగలరని తెలుస్తున్నది.

బడుగు దేశాలకు ఆర్థిక సహాయం

పెట్టుబడిదారీ రాజ్యాలపై కృశ్చెవ్ ఛలోక్తి

మాస్కో, ఆగస్టు 11—"వెనుకబడిన దేశాలకు సహాయం చేయడానికి ఉత్తమ మార్గమేమిటో సూచిస్తారా?" అని బ్రెజిలియన్ ఆర్థిక ప్రతినిధివర్గ సభ్యులు నిన్న సోవియెట్ ప్రధాని కృశ్చెవ్‌ను ప్రశ్నించారు.

"మేము ముందు నగదు సహాయం చేస్తేచాలు. మిగతా సగాన్ని పెట్టుబడిదారీదేశాలు ఆదరాబాదరా పరుగెత్తుకు వచ్చి భర్తీచేస్తాయి" అని ఆయన సమాధానం చెప్పి అందరిని గొల్లున నవ్వించారు.

బ్రెజిలియన్ ప్రతినిధులు రష్యా ద్వారా చైనా వెడుతూ ఇక్కడ ఆగి కృశ్చెవ్‌ను కలుసుకున్నారు.

వారితో ముచ్చటిస్తూ ప్రసంగ సందర్భంలో ఆయన సరదాగా అన్నారు "క్యూబా ప్రధాని కాస్ట్రో కమ్యూనిస్టు కాదు అని నేను ప్రెసిడెంట్ కెనెడికి నచ్చచెప్పాను. అయితే అమెరికా ఇండియాకి యునైటెడ్ స్టేట్సు పోలీసు లా ఇలాగే వ్యవహరిస్తుంటే మాత్రం కాస్ట్రో కమ్యూనిస్టుగా మారిపోతాడని తెలిపాను. అమెరికా క్యూబాపై ఆర్థిక దిగ్బంధం విధించడంవల్ల, మాకు అక్కరలేక పోయినా క్యూబన్ చక్కెరను కొనవలసి వచ్చింది" అని కృశ్చెవ్ అన్నారు.



అమెరికా విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ చెస్టర్ బౌల్స్ ఆగస్టు ఎనిమిదవ తేదీన ప్రధాని నెహ్రూను కలసుకున్నప్పటి చిత్రం

నాగార్జునసాగర్‌కు అమెరికా సహాయం

("ఆంధ్రజ్యోతి" ప్రముఖుల)

హైదరాబాద్, ఆగస్టు 11—రాజగోపాల నాయుడు అడిగిన ప్రశ్నకు వర్క్స్ మంత్రి తరపున ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానం చెబుతూ నాగార్జునసాగర్‌కు అవసరమైన కొన్నియంత్రాల దిగుమతికి అమెరికా ఎగుమతుల బ్యాంకువారు 50 లక్షల ఋణ సహాయం చేయడానికి అంగీకరించారని చెప్పారు. ఈ యంత్రసామగ్రి ఈ ఏడాది వస్తుందని ఆయన వెల్లడించారు.

ఉత్తరాది రాష్ట్రాలలో వరదల బీభత్సం

ప్రమాదస్థాయివిదాటి గంగానదిపెరుగుదల: 618 గ్రామాలలో లక్షకుపైగా నిరాశ్రయులు

లక్నో, ఆగస్టు 11—

గోండా, బస్తి, అజామ్‌గర్ జిల్లాలలోని గంగా, ఘాగ్రా, సరయు, మన్వార్, కున్వానా నదులకు వచ్చిన వరదల వల్ల 618 పైగా గ్రామాలకు చెందిన ఒకలక్ష 15 వేల మంది ప్రజలు వరదబాధకు గురియైనట్టు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర కార్యాలయానికి చేరిన వార్తలు తెలుపుకున్నవి.

ఆగ్రాలోని మైథాజర్గ్ కాలవకు గండి పడి మరొక రెండు గ్రామాలు జలమయమవడంతో ఆగ్రా జిల్లాలో వరదకు గురియైన గ్రామాల సంఖ్య 41 కు పెరిగింది. ఆ జిల్లాలో 33 590 మంది ప్రజలు వరద దెబ్బకు లోనయ్యారు.

వారణాసివద్ద గంగానది నీటిమట్టం నిన్న సాయంత్రానికి ప్రమాదసూచికకు 5 25 అడుగులు ఎక్కువగా వున్నట్టు తెలుస్తున్నది

ఘాగ్రా నది నీటిమట్టం ఇంకా పెరుగుతున్నది. సరయునది వరద తగ్గుముఖం పట్టింది. బస్తి జిల్లాలోని ఘాగ్రా, మన్వార్, కున్వానా నదులు 328 గ్రామాలకు నష్టాన్ని కలిగించాయి.

అజామ్‌గర్ జిల్లాలో ఘాగ్రా నది వరదలు మధ్యస్థంగా వున్నాయి

వారణాసిలో వరదలు

గంగానది వరద నీటి మట్టం ఇంకా పెరుగుతున్నది. నిన్న సాయంత్రానికి నది నీటిమట్టం 39 65 అడుగుల వరకు వున్నది అంటే ప్రమాద సూచికకు 5 25 అడుగులకుపైగా నీరు ప్రవహిస్తున్నది.

బాడునా నది కూడా క్రమక్రమంగా పెరుగుతున్నది.

జిల్లాలోని పల్లపు ప్రాంతాలన్నీ జలమయమైనప్పటికీ భయపడవలసిన కారణం లేదని, పంటలకు, పశువులకు, ప్రజలకు నష్టం సంభవించలేదని జిల్లా వరదల కంట్రోలు ఆఫీసరు శ్రీ డి. యన్. త్రిపాఠి తెలిపారు.

బీహార్‌లో

పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహిస్తున్న గంగానది వరదల వల్ల షాహాబాద్, పాట్నా, మాంఘీర్, భాగల్పూర్ జిల్లాలలో, ఐదు వందల చదరపుమైళ్ల ప్రదేశ మైగా జలమయమై ఐదులక్షల మందికైగా ప్రజలు వరదలకు గురియైనట్టు గతరాత్రి పాట్నాకు వార్తలు చేరాయి

షాహాబాద్ జిల్లా వరదలకు తీవ్రంగా గురియైంది. మూడువందల చదరపుమైళ్ల వైశాల్యంలోగల మూడు వందల గ్రామాలు ఆ జిల్లాలో వరదలకు తుడిచి పెట్టుకుపోయినవి

మూడులక్షల ఎకరాలలోని పంటకు తీవ్రనష్టం వాటిల్లినట్టు, వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చిన షాహాబాద్ జిల్లా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ మోతీలాల్‌శర్మ పి. టి. ఐ. విలేకరికి గతరాత్రి తెలియజేశారు.

జైనిడోర్, సబ్బల్‌పూర్, మహిందీ, గంగౌలి, రాజపూర్, బిరాని, జైరిపూర్ బార్కా, లలో నాలుగైదు వందల పశువులు వరదలలో కొట్టుకు పోయినట్టుకూడా ఆయన తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లోని చాలియాజిల్లా వరదలలో మునిగిపోయినదని, సరన్ జిల్లాలోని గోపాల్‌నగర్, బకత్‌పూర్‌లో కూడా వరదలలోమునిగి పొయాయని ఆయన తెలిపారు.

గంగానదిలో పడవమున్క

అయిదుగురి దుర్మరణం

బగారియా, ఆగస్టు 11— మాంపిర్ జిల్లాలోనున్న ఛాదీకాయ్ అను గ్రామానికి సమీపంలో, గంగానదిలో ఒక చిన్నపడవ ప్రయాణంచేస్తూ మునిగిపోయింది. అందులో ప్రయాణంచేస్తున్న 25 మందిలోను, ముగ్గురు స్త్రీలు ఇద్దరు పురుషులు మరణించారు. అందులో ప్రయాణంచేస్తున్నవారందరు వ్యవసాయకూలీలేనని ఇక్కడ కందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

పంజాబులో వరదలు

కపూర్తాలా, ఆగస్టు 11—పంజాబులోని కపూర్తాలా జిల్లాకు ఉధృతంగా వరదదెబ్బ తగలగలదని అనుమానిస్తున్నారు.

దీపావళికి ఆకస్మాత్తుగా వర్షాలవల్ల వరదలు వచ్చిన కారణంగా గట్టు పొడుగునా చాలాచోట్ల చిన్నచిన్న గండ్లుపడినవి వీటిని పూడ్చడానికి రాత్రింపవళ్లు యత్నిస్తున్నారు. గట్టుకు ఆరుమైళ్ళలోపున వున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

ఇండియా-టిబెట్ రోడ్డుకు గండ్లు

విపరీత వర్షాల ఫలితంగా దుర్గం క్షణమైనట్టు వార్తలు

సిమ్లా, ఆగస్టు 11— గతవారం రోజులుగా సిమ్లా ప్రాంతంలో విపరీతమైన వర్షాలు కురుస్తున్నందువల్ల హిందుస్తాన్-టిబెట్ రోడ్డు చాలాచోట్ల పాడై పోయినట్టు ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇక్కడకు 30 మైళ్ల దూరంలో షిలారోకు సమీపంలో నున్న ఒక ఇరుకుదారి గత బుధవారం సాయింత్రం కుంగిపోయిన ఫలితంగా మోటారు రాకపోకలకు విఘాతం ఏర్పడినట్టు ఒక వార్త చేరింది.

మరొక వార్త ప్రకారం ఇక్కడకు 40 మైళ్ళ దూరంలో నార్కండాకు ఆవలివైపున రెండుమైళ్ళమేరవరకు రోడ్డు ధ్వంసమై పోయినట్టు తెలిసింది.

బెర్లిన్ సమస్యపై రాయబారాలు

డీన్‌రస్క్ ఆశాభావం

పారిస్, ఆగస్టు 11—అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, బెర్లిన్ సమస్యా పరిష్కారానికి రాయబారాలు జరగగలవని ఆశించవచ్చునని. అయితే ఎప్పుడు, ఎలా ప్రారంభం అయ్యేది తమ ప్రభుత్వాలు నిర్ణయించ గలవని స్పష్టంచేశారు

రాయబారాలను ప్రారంభించడానికి ముందుగా ఎవరు చొరవ చూపిస్తారని అడగ్గా, ఎవరో ఒకరు ప్రారంభించాలి గదా అని రస్క్ జవాబిచ్చారు.

సభహక్కుల ఉల్లంఘన: శ్రీ లక్ష్మణ్ విచారం

ప్రతిపక్ష నాయకుని తీర్మానంపై మరి చర్య అవసరం లేదని స్పీకర్ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 11—

ఆగస్టు ఏడవ తేదీన శాసనసభకు సమర్పించక ముందే తన ప్రకటన ప్రతులను విలేకరులకు, శాసన సభ్యులకు పంచిపెట్టినందుకు లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు విచారం వ్యక్తంచేశారు.

మంత్రి తన విచారాన్ని వ్యక్తం చేసిన తర్వాత స్పీకర్ శ్రీ పి కాళేశ్వరరావు ఒక ప్రకటనచేస్తూ, ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి సుందరయ్య మంత్రికి వ్యతిరేకంగా నోటీసిచ్చిన సభాహక్కుల తీర్మానం ఇంతటితో విరమించబడుతుందని చెప్పారు.

శ్రీ కొండా లక్ష్మణ్ విచారాన్ని వెలిబుచ్చడంలో హుందాతనం చూపారనికూడా స్పీకర్ అన్నారు.

సభకు సమర్పించకముందే మంత్రి సభ్యులకు వంచిన ప్రకటన అంతకుముందు ఆ సెంట్లీలో తనపై శ్రీ వ్రగడకోటయ్య చేసిన ఆరోపణలకు జవాబు.

ఇట్టిటు ప్రసంగాన్ని ముందుగా పత్రికలకు ఇవ్వడం గురించి లోగడ తాను ఇచ్చిన రూలింగును వడలించడం జరిగదని అంతకు క్రితం స్పీకరు చెప్పారు మంత్రులు కాని శాసనసభ్యులు కాని సభలో ఏవిధమైన వక్తవ్యాలను ప్రకటించడం కాని, పంచిపెట్టడం కాని చేసేముందు స్పీకర్ అనుమతి పొందివుండాలన్నదే ఆ రూలింగు

స్పీకర్ అనుమతిలేకుండా ఒక ప్రకటనను అచ్చువేయడం, సభ్యులకు పంచడం క్రమవిరుద్ధమని, దాని ముందుగా పత్రికలకు విడుదలచేయడం తాను లోగడ ఇచ్చిన రూలింగుకు విరుద్ధమని స్పీకర్ ఉద్ఘాటించారు.

"శ్రీ కొండా లక్ష్మణ్ తన ప్రకటన ప్రతులను పొరపాటని తెలియకముందే పత్రికల కిచ్చారు. కాని అది క్రమ విరుద్ధం ఆయనకు దురుద్దేశమున్నదని కాని, ఎవరిపైనైనా ద్వేషమున్నదని కాని ఆయనను నేను నిందించడంలేదు. తాను చేసినది పొరపాటని ఆయన విచారం వెలిబుచ్చితే ఈ విషయాన్ని ఇంతటితో విరమిస్తాను" అని స్పీకర్ అన్నారు.

లోగడ స్పీకర్ రూలింగు ఇచ్చినప్పుడు తాను సభలో లేనని శ్రీ లక్ష్మణ్ చెబుతూ, తన ప్రకటన ప్రతులను ముందుగా సభ్యులకు వంచిపెట్టడంలో పొరపాటేమీ లేదని భావించానని అన్నారు. అయితే తన దృష్టి గత గౌరవనీయ సభా గౌరవ, ముఖ్యమైనది కాబట్టి జరిగిన దానికి విచారాన్ని వ్యక్తం చేస్తున్నానని మంత్రి చెప్పారు

తేరళ ఎస్టేట్ అభివృద్ధి బోర్డు జీతాలలో ఈ సంవత్సరం జూన్ మాసాంతానికి మొత్తం 63 వేల 240 మంది రిజిస్టరయినట్టు కేంద్ర కార్మికమంత్రి శ్రీ ఆబిద్ అలీ లోకసభలో వెల్లడించారు.

కాశ్మీర్ సమస్యలో ఇండియాకు రష్యా పూర్తి సమర్థన

—శ్రీ కృశ్చెవ్ పునరుద్ఘాటన

మాస్కో, ఆగస్టు 11—

ఇండియాలో కాశ్మీర్ విలీనీకరణను రష్యా పూర్తిగా సమర్థిస్తున్నదని సోవియెట్ ప్రధాని కృశ్చెవ్ నిన్న పునరుద్ఘాటించారు.

మాస్కోలోని రుమేనియన్ రాయబార కార్యాలయంలో ఒక విందు సందర్భంలో భారతీయ పత్రికారచయిత ఒకరు ప్రశ్నించగా, కాశ్మీర్ సమస్యపై తన వైఖరి ఇండియా సందర్శన నాటినుంచి ఒకేరీతిగా వున్నదని ఇప్పుడు మార్పేమీ రాలేదని ప్రధాని కృశ్చెవ్ జవాబిచ్చారు.

దేవాంతకుడు: కాలాంతకుడు

వాషింగ్టన్, ఆగస్టు 11—వియత్నంలో అమెరికాకంటే ముందున్నదని ప్రెసిడెంట్ కెనెడి అంగీకరించారు.

తమపట్ల వ్యతిరేకంగా వియత్నాంలో ముందుకు వెళ్లడం అంగీకరించలేమని, ఈ విషయాన్ని పరిష్కరించడానికి తాము ఇతరులతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు.

పోరాటం శాంతియుత ప్రయోజనాలకు వినియోగించాలని త్వరలో అమెరికా వెల్లడించే ప్రతిపాదించనున్నదని ఆయన తెలిపారు.

కొత్త సీరియల్:

దివ్య

యశపాల్ మూలం
అనువాదం - డి. సావిత్రి

ఆరంభం: 13-8-61

అనాటి గణరాజ్యాలలో ఒకవైపు బౌద్ధం, మరొకవైపు వైదికం పోటాపోటీలు పడుతుండగా, భారతనారి యథారీతిగా పలుబాములు పడుతూనేవచ్చింది

తొలినుంచీ అందరు తన స్వేచ్ఛకోసం కృషి చేస్తూనే ఉంది అయినా కొన్ని సాగుగాలలో తగుల్కొంటూనే ఉంది.

ఆ సుదూరాల ప్రాచీన భారతదేశం తీరు తెన్నులు తెలిపే అపూర్వమైన నవల "ఆంధ్రజ్యోతి"లో ఆదివారం ఆగస్టు 13 సంచికనుంచి వారం వారం వెలువడుతుంది.

—ఎడిటర్ "ఆంధ్రజ్యోతి."

ఆగస్టు 12 శనివారం
శ్రీ ప్లవనామ సంవత్సర
శ్రావణ శుద్ధ పాడ్యమి
పాడ్యమి రా॥ 8 43
మఘ తె॥ 5-2
వర్జ్యం : ప॥ 3-30 నుంచి 5-19 వరకు
* * *
ఆగస్టు 13 ఆదివారం
శ్రీ ప్లవనామ సంవత్సర
శ్రావణ శుద్ధ విదియ
విదియ - రా॥ 9-15
పుష్య పూర్తి
వర్జ్యం : ప॥ 2-4 నుంచి 3-52 వరకు

"తమసో మా జ్యోతిర్గమయ"

ఆంధ్రజ్యోతి

ప్రధాని విజ్ఞప్తి

"చొప చిరిగి, చదర" అయినట్టు దేశ విభజన సందర్భంలోనే పంజాబ్ రెండు ముక్కలైంది. ఆ రెండింటిలో మన వంతుకు వచ్చిన దాన్ని మరం పేరుతో మరొక సారి చీల్చి, మరింత చిన్న ముక్కగా చేయాలని మాస్టర్ తారా సింగ్ కోరుతున్నారు. ఇందుకు సమ్మతించని పక్షంలో ఆగస్టు 15వ తేదీనుంచి అమరణ నిరాహారదీక్షను సాగించడానికి ఆయన నిర్ణయించుకొన్నారు.

మతం పేరుతో తాను పంజాబ్ విభజనను కోరడం లేదని, భాష పేరుతోనే కోరుతున్నానని మాస్టర్ జీ అంటున్నారనుకోండి. భాషాదాష్టాన్నే ఆయన కోరుతున్నాడని వాదానికి అంగీకరించినా, మరొక సారి పంజాబ్ విభజన ఎంత మాత్రం తగదని చెప్పుచున్న సరిహద్దు ప్రాంతం అంతా రాష్ట్రం. సరిహద్దు రక్షణ అవసరాల దృష్ట్యా వీలుపడితే దాన్ని మరింత పెద్ద రాష్ట్రాన్ని చేయాలే కాని, అనవసరంగా చీల్చి, మరింత చిన్నదాన్ని చేయరాదు.

దేశరక్షణావసరాల దృష్టి నుంచి మాత్రమే కాక, పంజాబ్ యోగక్షేమాల దృష్టి నుంచి కూడా ఇప్పటి పంజాబ్‌ను చీల్చడం హానికరమే కాగలదు దేశ విభజన సందర్భంలో చెలరేగిన కల్లోల ఫలితంగా వారి ఆర్థిక వ్యవస్థ దాదాపు పూర్తిగా శిథిలమైపోయింది. అయినా, ధైర్యంగా నిలిచి, అహోరాత్రాలు శ్రమపడి, దాన్ని వారు పునర్నిర్మాణం చేసుకోగలిగారు. ఇంతలోనే మరొకసారి వారి రాష్ట్రం విభజన జరిగితే, వారి ఆర్థిక వ్యవస్థ ఎన్నటికీ మరి కోలుకొనలేనంత పెద్ద దెబ్బ తిన వచ్చు.

"దేశ విభజన సందర్భంలో వలె కొత్త విభజన చేసినప్పుడు సంక్షోభం చెలరేగ నక్కరలేదు గదా?" అని ప్రశ్నించడానికి వీలు కలదని మాకు తెలుసు. నిజమే! అట్టి సంక్షోభం ప్రజ్వలించ నక్కర లేదు. కాని, ఒక రాష్ట్రం విస్తీర్ణంపై, దాని సాధన సంపత్తిపై, దాని ఆర్థిక వ్యవస్థ బలాబలాలు చాలా పరరు ఆధారపడి వుంటాయి. "చొప చిరిగి చదర"గా మారినా, ఆ చదర మరీ చిన్నది కానందునే శిథిలస్థితినుంచి పంజాబీలు తమ ఆర్థిక వ్యవస్థను సముద్ధరించుకో గలిగారు. దాన్ని మరొకసారి చీల్చితే, ఆ దెబ్బ నుంచి వారు తెప్పరిల్లలేరు.

పోనీ, ప్రత్యేక రాష్ట్రి మొకటి లేనందున పంజాబీ భాష దెబ్బతింటున్నా, శిఖ్యులు కష్ట నష్టాలకు లోనౌతున్నా మాస్టర్ జీ కోర్కెను కొంత వరకైనా అర్థం చేసుకోవచ్చు. కాని, అట్టి దేమీ లేదు తక్కిన ప్రధాన జాతీయ భాషలలో ఒకదాన్నిగా పంజాబీని భారత రాజ్యాంగ విధానమే గుర్తిస్తున్నది. పంజాబ్ ప్రభుత్వమే కాక, కేంద్ర ప్రభుత్వం సయితం పంజాబీ భాషావికాసానికి సర్వవిధాలా కృషి చేస్తున్నది. పోతే, శిఖ్యులను ఎవ్వరు చిన్నచూపు చూడ్డం లేదు సరిగదా, దేశం మొత్తం మీదనే వారికి గౌరవాదరణలు లభిస్తున్నాయి.

ఈ విషయా లన్నింటిని మరొకసారి వివరిస్తూ, తిరిగి పంజాబ్ విభజన మొత్తం దేశానికే కాక, పంజాబ్‌కు, ప్రత్యేకించి శిఖ్యులకు అనర్థదాయకం కాగలదని మొన్న ఒక న్యూఢిల్లీ సభలో ప్రధాని నెహ్రూ హెచ్చరించారు. ఆ సభావేదికనుంచే "మీ కోర్కె వలె, దాన్ని సాధించడానికి మీరు అనుసరించ గోరుతున్న పద్ధతి కూడా అనుచితమైంది. ఇప్పటికైనా మీ మనస్సు మార్చుకొనండి" అని మాస్టర్ జీకి ఆయన విజ్ఞప్తి చేశారు.

పంజాబీ సుబా కోర్కె ఏ కొద్దిమందికో పరిమితం కాకపోతే, అత్యధిక సంఖ్యాకులు దాన్ని నిజంగానే సమర్థిస్తుంటే, మరి కొన్ని నెలలలోనే ప్రారంభం కానున్న జనరల్ ఎన్నికలలో మాస్టర్ జీ ఈ సమస్య పైనే తనవారిని పోటీకి పెట్టవచ్చు; పార్లమెంటరీ పద్ధతుల ద్వారా తన కోర్కెను సఫలం చేసుకోవచ్చు. అందుకు సన్నద్ధపడకుండా, ఆయన నిరాహార దీక్షకే నిర్ణయించడం ద్వారా ప్రజాబలం తనకు లేదని చాటకనే ఆయన చాటుకొంటున్నారు.

ప్రధాని నెహ్రూ ఇదివరలో చేసిన విజ్ఞప్తుల వలె మొన్న చేసింది కూడా మాస్టర్ జీ చెవి కెక్కకపోవచ్చు. మాస్టర్ జీ నిర్ణయంవల్ల నష్టపడేది ప్రధానంగా శిఖ్యులే కాబట్టి, వారిలో ప్రముఖులైనవారు జోక్యం కలిగించుకొంటే, కొంత ఫలితం వుండవచ్చునేమో!

శంకర్స్ బాలల చిత్రాలపోటీ

ప్రదర్శనకు ఉపరాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 11— భారతఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న సాయంకాలం ఇక్కడ శంకర్స్ బాలల చిత్రకళపోటీ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

74 దేశాలనుంచి 70 వేలకుపైగా వచ్చిన ఈ చిత్రాలు పిల్లల హృదయాలనుంచి వెలువడిన వడంవల్ల చాలా బాగున్నాయని డా॥ రాధాకృష్ణన్ ఈ సందర్భంలో అన్నారు.

జాతీయ సమైక్యాన్ని గురించి అనేక ప్రసంగాలు వినవస్తున్నవని, అంతర్జాతీయ సామరస్యసాధనకు జాతీయ సమైక్యం అని శ్రీ రాధాకృష్ణన్ ఈ సందర్భంలో పేర్కొంటూ శంకర్స్ చిత్రాలపోటీ దీనికి దోహదపడుతున్నదని అన్నాడు.

ఈ సందర్భంలో 64 దేశాలకు చెందిన 412 చిత్రాలకు బహుమతులను నందించారు.

కలకత్తా, ఆగస్టు 10— రామకృష్ణ మఠంవారు, మిషన్ నిర్వాహకులు స్వామి వివేకానంద శతజయంత్యుత్సవాలను 1963 జనవరి నుంచి 1964 జనవరి వరకు దేశమంతటా జరుపనున్నారని వివేకానంద శతజయంత్యుత్సవ కమిటీ ఒక ప్రకటన చేసింది

వివేకానంద 1863 జనవరి 12న జన్మించారు. 1963 జనవరినుంచి శతసంవత్సరం ప్రారంభమవుతుంది.

రైసుమిల్లుల మూసివేత నిర్ణయం

అవసరమైనప్పుడు చర్య గైకొనగలమని అసెంబ్లీలో ఆర్థికమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11— సెప్టెంబర్ 1వ తేదీ నుంచి బియ్యంమిల్లులను మూసివేయగలమని ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్స్ అసోసియేషన్ చేసిన తీర్మానం గురించి నేడు అసెంబ్లీలో ప్రస్తావన వచ్చింది.

ఈ సందర్భంలో శ్రీ ఏ. రాజగోపాల నాయుడు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానంపై ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వాస్తవంగా ఎందరు మిల్లర్లు తమ మిల్లులను మూసివేస్తారో తెలియదని, ఆ సమయం వచ్చినప్పుడు ఈ సమస్యను ప్రభుత్వం పరిశీలించ గలదని చెప్పారు.

తన తీర్మానంపై శ్రీ ఏ. రాజగోపాల నాయుడు ప్రసంగిస్తూ మస్తరు రోల్సు ఆధారంగా అధికారులు అమ్మకంపన్నును అంచనా వేస్తున్నారన్న కారణంతో అందుకు నిరసనగా తమ మిల్లులను మూసివేస్తున్నామని యజమానులు ప్రకటించారని వివరించారు.

షాహన్‌పూర్ జిల్లాలోని ఫతేపూర్‌లో గ్రామస్థులకు, ప్రభుత్వ ఎక్సయిజ్ పోలీసులకు మధ్య జరిగిన సంఘర్షణలో ఒకవ్యక్తి మరణించాడని ఎక్సయిజ్ పోలీసు ఇన్‌స్పెక్టరుతోసహా మరి ఆయిదుగురు తీవ్రంగా గాయపడ్డారని తెలుస్తున్నది.

రాష్ట్రంలో లక్ష టన్నుల ఉక్కు కర్మాగారం

ప్రయివేటు రంగంలో త్వరలో ఏర్పాటు కాగలదని అసెంబ్లీలో అధికార ప్రకటన

తాజ్ గ్లాసుఫ్యాక్టరీ పునరుద్ధరణకు నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 11— సాలీనా లక్ష టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగల ఒక కర్మాగారం త్వరలో రాష్ట్రంలోని ప్రయివేటు రంగంలో నెలకొననున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశ్రమల పరిస్థితిని వివరిస్తూ ముఖ్యమంత్రి నిన్న అసెంబ్లీకి సమర్పించిన నోటులో ఈ విషయం వెల్లడించ బడింది

రష్యా సహకారంతో పదికోట్ల ఖర్చుతో ఒక ఔషధాల ఫ్యాక్టరీ నిర్మించ బడనున్నది

పోతే చెకోస్లావాకియా ప్రభుత్వ సహకారంతో 35 కోట్ల ఖర్చుతో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నెలకొల్ప బడనున్నది.

ఇవికాక, బోదన్ వద్ద ప్రయివేటు రంగంలో పేపరు ఫ్యాక్టరీని నిర్మించడానికి కూడా ఇండియా ప్రభుత్వం అంగీకరించింది

చెరకు పిప్పిని వినియోగించి, రోజుకు నూరుటన్నుల కాగితాన్ని తయారుచేయగల పథకాలను రూపొందించ వలసిందిగా ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక ప్రముఖులను కోరింది

ఈ ఫ్యాక్టరీ లైసెన్సును ఈ నెలాఖరులోగా ఇవ్వడం జరుగుతుందట

తాజ్ గ్లాసుఫ్యాక్టరీ పునరుద్ధరణ

తృతీయ ప్రణాళికాకాలంలో తాజ్ గ్లాస్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని తలపెట్టబడింది. ఇందునిమిత్తం రాష్ట్ర ప్రణాళికలో పదిహేడు లక్షలు కేటాయించబడినవి.

వివిధ రకాల గాజు సామగ్రిని తయారు చేయడానికి అవసరమైన ముడిపదార్థాలు హైదరాబాద్ పరిసరాలలోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను లభిస్తుంది కాబట్టి, రకరకాల గాజుసామగ్రి తయారికి సంబంధించిన ఒక పథకాన్ని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి పంపింది.

ఈ పథకం అమలుకు హంగరీ ప్రభుత్వం ఋణసహాయం చేస్తుంది.

హంగరీ నిపుణులు త్వరలో హైదరాబాద్ వచ్చి, పరిశీలన జరిపి, ప్రాథమిక నివేదిక తయారుచేస్తారు

సిల్చార్ నుంచి లోకసభకు శ్రీ ఎ. కె. చందా పోటీ

హైదరాబాద్, ఆగస్టు 11— మూడవ ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఏ. కె. చందా నిన్న ఇక్కడ మాట్లాడుతూ తాను వచ్చే ఎన్నికలలో సిల్చార్ నియోజక వర్గం నుంచి లోకసభకు పోటీ చేస్తానని చెప్పారు తాను కాంగ్రెసుకు చెందిన వ్యక్తినని, తనకు ఆ నమ్మకమున్నదని కూడా ఆయన తెలియచేశారు.

రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు ముగిసిన తర్వాత పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా తెలియచేశారు.

కరాచీ, ఆగస్టు 11—మెండర్ సరిహద్దు ప్రాంతంలో భారత పోలీసులపై పాకిస్తాన్ సైనికులు రైఫిల్స్‌తోను, మరతుపాకులతోను కాల్పులు జరుపుతున్నారని జమ్మూనుంచి వచ్చిన పత్రికా వార్తలు నిజంకాదని పాక్ ప్రభుత్వం మొన్న రావల్పిండిలో ఒకపత్రికా ప్రకటన చేసింది.

"అజాద్ కాశ్మీర్"నుంచి ఇండియాలోకి వెడుతున్న వారిపైన పాక్ సైనికులు కాల్పులు జరుపుతున్నారని వచ్చిన వార్తను కూడా ఈ పత్రికా ప్రకటనలో పాకిస్తాన్ ప్రభుత్వం ఖండించింది

ఈవెళ....

మరచిపోవడంలో మన ఘనత

భారతదేశం స్వతంత్రతా ప్రాప్తికై చిరకాలం నిలిచి పోరాడింది. ఆ పోరాటం ఒకప్పుడు కత్తులు కటార్లతో, మరొకప్పుడు నిరాయుధంగా. ఇంకొకప్పుడు రహస్యంగా ఇంకా ఒకప్పుడు బాహిరంగా ఇలా నానా విధాలా కొనసాగింది

అందులో మహావీరు లనేకులు వారి వారి భావాలకు అనుగుణంగా ఏ దారిని పడితే ఆ దారిని స్వేచ్ఛా లక్ష్యసిద్ధికై సంగ్రామ రంగంలో దుమికి విర్రవీగుతూ కొందరు అమరులయ్యారు. ఎందరో స్మరణీయు లయ్యారు.

మనవారికి రణాంగణంపై వుండిన దృష్టి, తమ సమరగతిపై నున్న ఆసక్తి అప్పటి వివరాలను, అందలి అటు పోటులను గ్రంథస్థం చేయడంలో కానరాలేదు.

తొలినుంచి ఈ విషయంలో మనదృష్టి కొంత చిత్రమైనది ఎవరో సమకాలీనులు పదిమందిని చేర్చుకొని పదివేల అపూర్వ ఘటనలను ఏకరవుపెట్టటం అలవాటేకాని, వానిని పూర్తిగా సాధికారంగా అక్షర రూపమివ్వడ మంత అలవాటులేదు.

అందులోను కాస్త చాటుమాటుగా నడిచిన విప్లవకారుల విషయంలో, వారి క్రియాకలాపాల విషయంలో ఉన్న సమాచారం చాలా తక్కువ.

కొందరు పెద్దలు తమతమ ఆత్మకథలు వ్రాసుకున్నా, అందరూ అలాంటివి వదలిపోలేదు వ్రాసిన వారైనా అన్ని వ్రాయడం కాని. అందరి సంగతి వారికి లభించడం కాని సాధ్యమూ కాలేదు.

★

ఇలా అలుకొలుగా ఉండిపోయిన చరిత్రకు చెందిన అనేక విషయాలను ఆయా తావులలో ఎవరికివారు కొంత దీక్షతో సమకూర్చి రాసిపోయడమైనా పూర్తిగా కాలేదు.

ఇందుకై ఎంతో కొంత ప్రయత్నం జరుగుతున్నప్పుడైనా అందుకు తగిన ఆధార సమాచార సమాలోచనకు పూర్తిగా అవకాశాలు ఉండడం లేదంటే కించపడవలసిందే.

మన భారత సంగ్రామ విశ్వవిద్యాగంలో ఆధ్వర్యం వహించి, ఒకప్పుడు ఉత్విక్కై, మరొకప్పుడు హోతయై, ఉద్గాతయై, ఇంకొకప్పుడు స్రుక్‌స్రువాలై, ఇంకా నొకప్పుడు సమిదయై, కడ కందులోనే పూర్ణాహుతి అయిపోయిన వీరుడు సుభాషచంద్రబోసు

ఆయన నడిచిన బాటలు అనేకం. ఆయన చేసిన పనులు వివిధ రంగాలకు వ్యాపించినవి. ఆయన కార్యస్థలం విభిన్న దేశాలకు విస్తరించినది

అలాంటివాని గూర్చిన సంపూర్ణ జీవితచరిత్ర వివరాలు అంశాలను సంతోషంతో వ్యయప్రయాసలతో తప్ప సమీకరించడం అంత సులభమవదు

కడ కాయన తనవుచాలించెనా లేదా అన్నదికూడా తర్జన భర్జనలకు ఆకరమవుతుంది గా ఇర మనకు తెలిసినదానికంటె తెలియవలసిందే ఆ అరి ఫికరని చరిత్రలో ఎక్కువ కలదనే అనుకోవాలి కదా?

★

ఈ విషయంలో నేతాజీ పరిశోధక సంస్థవారు చేస్తున్న కృషి ప్రశంసనీయం. వారు దేశ దేశాలు తిరిగి. ఎక్కడ ఎక్కడ ఏయే అధికార పత్రసంచయం కానవచ్చినా, ఏ మిత్రులు ఏ విషయం చెప్పినా, ఎక్కడ ఏ వివరం దొరికినా అన్నిటినీ ఒక చోట చేరుస్తున్నారు.

ఈ సందర్భంలోనే శ్రీ అనియా బోసు విదేశాటనం చేసివచ్చారు. ఆయన ఇచ్చిన వివరంబట్టి అన్నిచోట్లా తమకు కావలసిన సమాచారం చిక్కినదట.

కాని ఒక్క బ్రిటిష్ అధికార పత్రాలు మాత్రమే వారికి దొరకలేదట

అధికారాధికారుల గ్రంథానికి చెందిన అనేక పత్రాలు చేత వ్యక్తులను, త్వాలన్నీ చేసేవనే ఆ పత్రాలు నేరంక్రింద వారిదే సర్వాధికార మనుచించారు. ఈ లోని ద్రవిడ ముని చరిత్ర పరిశోధనా దృష్టితో ప్రవక్తి కూడా వానిలోని సమాచారం బయటకొనరాదని చూడడం న్యాయంకాదు.

★

ఎవరినిగూర్చిన సమాచారమైనా గ్రంథస్థం కావాలి అందులో విశ్వ విఖ్యాతులైన వారికి చెందన వేవైనా అందరికీ అందుబాటులోనికి రావాలి అందుకు తాము తమ కాగితాలను గోల్పోనక్కర లేదు. వానిలో అందుకు సంబంధించిన వివరం తెలుసుకొనే అవకాశం పరిశోధకులకు కల్పించడం ధర్మం. అది కూడా నిరాకరించవడమెందుకో తెలియదు.

ఒకవేళ అది ఏ వ్యక్తులో, ఏ అవధికార సంస్థో చేస్తున్నదని అపేక్ష కలదేమో తెలియదు. పోనీ భారత ప్రభుత్వమైనా ఈ సమయంలో వానిలోని సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేయాలి దానిని భారత చరిత్ర పరిశోధకులకు, జీవిత కథా రచయితలకు అందుబాటులోనికి తేవాలి.

మిగత దేశాలలోకంటె బ్రిటిష్ అధికారపత్ర నిచయంలోనే వారికి చెందిన వివరం చాలా దొరకనూవచ్చు. ఇంతకూ గతకాల వివర పరిశీలనవల్ల తమకు రాగల ముప్పుతిప్పలే మున్నవి గనుక?

✱

మన మిలాగే ఎంత అపురూపమైన వివరం వరుసగా పోగొట్టుకుంటున్నామో తెలియదు

బ్రిటిష్ యుగానికి చెందిన అనేక విషయాలలో మనకు "ఇండియా ఆఫీసు లైబ్రరీ"లోనివి వస్తే కొత్త సమాచారం చాలా దొరకనూ వచ్చు.

అది కూడా కొన్ని ఏళ్ళనుంచి రాయబారాలలో, సంప్రదింపులలో నలుగుతున్నది తప్ప ఏదీ తెగలేదు, ముడిబడలేదు

స్వతంత్ర వీరులను గూర్చిన చాలా వివరం, వారి సాంపరాయ సంగతికి చెందిన ఎన్నో విషయాలు వారికి చెందిన పత్రాలు బానరాకపోవడంతో తెలియరాకనే పోతున్నవి

మరి చిక్కినంతవరకైనా ప్రభుత్వమూ, ప్రత్యేక సంస్థలు, అందుపై ఆసక్తిగల పరిశోధకులు సాధించగలగాలి.

కేవలం జ్ఞాపకాలలోనున్న కథలు, గాథలు కూడా దాదాపు పాతికేళ్ళక్రితం వినవచ్చేవి ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయినవి అనాటివా రెందరో కనుమరుగైపోతున్నారు

ఈ విషయంలో గ్రంథస్థం కావలసిన దెంతో ఉన్నది కాని అయినది అందులో సహస్రాంశంకూడా లేదు. ఇందుకై సయితమైన సమిత్తుకై నా ఎంతవరకు ఇందులో చరిత్రార్థమైనవో ఇప్పుడప్పుడే తెలియదు

గత చరిత్రలాగే ఇటీవలిదీ ఇలా వివాదాస్పదంగా అతుకులతొంగా ఉండవలసిందేనా?

—విశ్వం.

గోదావరి జలాలను కృష్ణకు మరల్చాలట

వివాదం పరిష్కారానికి మైసూరుమంత్రి సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 11— ముఖ్యమంత్రుల సమావేశం సందర్భంలో ఇక్కడకువచ్చిన మైసూరు హోంమంత్రి శ్రీ చెన్న బసప్ప కృష్ణా, గోదావరి జలాల కేటాయింపు సమస్యపై కేంద్ర నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, ఉపమంత్రి శ్రీ హోతాలతో సర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌కు మూడూ లుగా వచ్చే భాగమేకాకుండా వారి అదనపు అవసరాలను పొందడానికి గోదావరి జలాలను కృష్ణకు మరల్చడంవల్లనే ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యపడుతుందని ఆయన కేంద్ర మంత్రులకు సూచించినట్టు తెలుస్తున్నది అప్పుడు మైసూరు, మహారాష్ట్రలో వారి నీటిజలాలు సక్రమంగా పొందగలుగుతారట

ఇందుకోసం, రామపాదసాగర్‌వద్దగాని, మరి ఏ యితర తగిన స్థలంలోనైనా బారేజిని నిర్మించాలని కూడా ఆయన సూచించారట. దాని నిర్మాణం నిమిత్తం ఆంధ్రకు తగిన సహాయాన్నివ్వవలసిందిగా కేంద్రానికిసూచించారట.

తొంబై యొక్క లక్షల ఖర్చుతో నిర్మించిన అంబ్లిగోలా రిజర్వాయర్ ప్రాజెక్టుకు మైసూరు పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ హెచ్ కె వీరన్నగౌడ ఈనెల 11 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

కృష్ణానది వరదలు కలిగించిన నష్టం

జిల్లాలో మొత్తం ఆరువేల కుటుంబాలవారు నిర్వాసులైనారని ఉపముఖ్యమంత్రి ప్రకటన

ప్రభుత్వం చేసిన సహాయ కార్యక్రమాల వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 11—

ఇటీవల వచ్చిన కృష్ణానది వరదలవల్ల మొత్తం జిల్లాలో ఆరువేల కుటుంబాలవారు నిర్వాసులైనట్టు నేడు అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి వెల్లడించారు.

కృష్ణానది వరదలవల్ల కలిగిన నష్టం, సందర్భంలో ప్రభుత్వంచేసిన సహాయకార్యక్రమాలను గురించి ఉపముఖ్యమంత్రి సవిస్తరంగా ఒక ప్రకటన చేశారు.

శ్రీ సిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా ఉపముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు.

విజయవాడపట్టణంలో మూడుప్రాంతాలు, తాలూకాలో ఎనిమిది గ్రామాలు, నందిగామ తాలూకాలో నాలుగు గ్రామాలు, దివి తాలూకాలో పన్నెండుగ్రామాలు, గన్నవరం తాలూకాలో ఒకగ్రామం వరదవల్ల దెబ్బతిన్నవని శ్రీ కె. వి రంగారెడ్డి తెలియజేశారు.

వీటిలో మరీ పల్లపు ప్రాంతంలో వున్న గ్రామాలనుంచి అరువేల కుటుంబాల వారిని సమాదానం చెబుతూ కొన్ని వసుంధరపై కంట్రోలు లేదని, దీని విషయంలో బ్లాక్ మార్కెట్ జరగకుండా కేంద్రం దృష్టికి తీసుకువస్తున్నామని వివరించాడు.

భారీ చేయించడం జరిగిందని, వీరికి ఆహార పదార్థాలను సప్లయి చేయడానికి ప్రభుత్వం అయిదువేల రూపాయలు మంజూరు చేసిందని, ఇంతేకాక ప్రజలనుంచి విరాళంగా వచ్చిన 230 బస్తాలబియ్యం కూడా వీరికి పంచిపెట్టబడినవని శ్రీరంగారెడ్డి వివరించారు.

ఇవేకాక, గవర్నర్ వరద బాధితుల సహాయ నిధినుంచి రెండువేల రూపాయలు, కలెక్టరు నిధినుంచి పదివేల రూపాయలు ఇవ్వబడినవని ఆయన చెప్పారు.

వరదలవల్ల జిల్లా మొత్తంలో 3087 ఇళ్ళు కూలిపోయినవని ఆయన తెలిపారు.

ఇట్లు నష్టపడినవారికి 39,415 రూపాయల సహాయంఅందిగిందని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఈ వరదలలో జిల్లామొత్తంలో పన్నెండువేల అయిదు ఎకరాల పైర్లు నష్టపడినవని ఆయన తెలియజేశారు.

పంట నష్టపడిన ప్రాంతాలలో ఎంత నష్టం జరిగిందో అంచనా వేయవలసిందిగా అక్కడి రెవిన్యూఅధికారులకు ఆదేశించడం జరిగిందని ఆయన చెప్పారు.

నందిగామ తాలూకాలో నష్టం

నందిగామ తాలూకాలో మొత్తం 222 ఇళ్ళు దెబ్బతిన్నవని, వాటి యజమానులకు సహాయం నిమిత్తం ప్రభుత్వం 25,840 రూపాయలు మంజూరుచేసిందని ఆయన తెలిపారు.

ఈ తాలూకాలో 2205 ఎకరాల పైర్లకు నష్టం సంభవించిందని. ఇందువల్ల రెండు లక్షల అరవైవేల 884 రూపాయల నష్టం కలిగిందని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు

పంట నష్టపడినవారికి శిస్తు కమిషన్, తక్కావీ ఋణాలు ఏ మేరకు ఇవ్వవలసి వుంటుందో సూచించవలసిందిగా జిలాకలెక్టరుకు వ్రాశామని, ఆయన జవాబు రాగానే ప్రభుత్వం తగు ఉత్తర్వులు చేస్తుందని ఆయన చెప్పారు.

వరదలవల్ల పశుగ్రాసం కూడా నష్టమైనదని, పెద్ద పశ్వాములవద్ద నిల్వవున్న పశుగ్రాసాన్ని చిన్నరైతులకు సప్లయి చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని జిల్లాకలెక్టరు తెలియజేశారని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు.

కలకత్తా, ఆగస్టు 11—ఈ సంవత్సరం సీజన్‌లో నందిన ఇండియా కొత్త తేయాకు పంటలో నాణ్యం తగ్గిపోవడం తాత్కాలికమైనదేనని, ఈ పరిస్థితి త్వరలోనే మెరుగు కాగలదని ఇండియన్ టీ అసోసియేషన్ ప్రతినిధి ఒకరు మొన్న ఇక్కడ తెలియజేశారు

రాష్ట్రానికి త్వరగా ఉక్కుకోటా సరఫరా

కేంద్రప్రభుత్వాన్ని తాము ఒత్తిడిచేస్తున్నట్టు అసెంబ్లీలో శ్రీ పట్టాభిరామారావు ప్రకటన

కేటాయించినదానికంటె తక్కువ సప్లయి అవుతున్నదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 11—

ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ఉక్కు కోటాను వేంటనే పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నదని నేడు అసెంబ్లీలో మంత్రి శ్రీ పట్టాభిరామారావు వెల్లడించారు.

శ్రీ కాశిరెడ్డి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రితరఫున ఆయన ప్రత్యుత్తరమిస్తూ 1960 ఏప్రిల్ నెలనుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో రాష్ట్రానికి 40 వేల టన్నుల ఉక్కు అవసరమైనదని వివరించారు 1960 అక్టోబర్ నుంచి ఈ ఏడాది మార్చివరకుగల మధ్యకాలంలో 65 వేల టన్నుల అవసరమైనదని ఆయన చెప్పారు ఈ అవసరం ప్రభుత్వం అయిదుపరిచే అభివృద్ధి పథకాలకు, వ్యవసాయేతర కార్యక్రమాలకు కలిగిందని ఆయన వివరించారు

గడచిన ఏడాది మొదటి, రెండవ అర్థ సంవత్సరాలలో వ్యవసాయ కార్యక్రమాలకు వరసగా లక్ష 25 వేల బ్రిటిష్ టన్నులు, ఎన్నెంచువేల అయిదువందల మెట్రిక్ టన్నుల ఉక్కు అవసరమైనదని ఆయన చెప్పారు.

1960-61 సంవత్సరంలో రాష్ట్రప్రభుత్వం కోరిన అన్ని రకాల ఉక్కును కేటాయించామని, అయితే, ప్లేట్లు, రేకులు, తీగెలు మాత్రం అవసరమైన మేరకు సప్లయి చేయలేకపోయామని కేంద్రం తెలియచేసిందని మంత్రి వెల్లడించారు.

రాష్ట్రానికి కేటాయించిన కోటా కంటె సప్లయి తక్కువగా జరిగిందని ఆయన అన్నారు.

కిందటి సంవత్సరంలో మిగిలిపోయిన కోటాను ఈ సంవత్సరం సప్లయి చేయవలసి వుంటుందని మంత్రి పేర్కొన్నారు.

కేటాయించిన కోటా కంటె తక్కువ ఉక్కు సప్లయి అవుతున్నప్పుడు ప్రయివేటు వ్యాపారస్థులు తమకు అవసరమైన ఉక్కును ఎలా సంపాదించ గలుగుతున్నారని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నించగా, ఈ విషయాన్ని కూడా కేంద్రం దృష్టికి తీసుకు వచ్చామని మంత్రి చెప్పారు.

మరొక అనుబంధప్రశ్నకు విద్యామంత్రి

మరణ శిక్ష రద్దు తీర్మానం

ఈ నెల 25 వ తేదీన రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 11— ఇండియాలో మరణశిక్షను రద్దుచేయాలన్న ఒక అనధికార తీర్మానంపై ఆగస్టు 25 వ తేదీన రాజ్యసభలో చర్చ జరుగబోతున్నది

దివాన్ చమన్‌లాల్ (కాంగ్రెసు)చే ప్రతిపాదించబడిన ఈ తీర్మానం విన్న అనధికార తీర్మానాలలో మొదటిదిగా పరిగణించబడింది

వార్తావ్యతికా పరిశ్రమలో పెరుగుతున్న గుత్తాధిపత్యం, కంట్రోలు విధానంపై విచారణ జరపడానికి ఒక కమిషన్ నేర్పాటు చేయాలని డాక్టరు రాజబహదూర్ రెండవ తీర్మానం ప్రతిపాదించారు.

ఎంక్వయిరీ కమిషన్స్ చట్టం ప్రకారం ఒక కమిషన్ నేర్పాటుచేయాలని శ్రీ యం. హెచ్. సామ్యూల్ (కాంగ్రెసు) చేసిన ప్రతిపాదన ఐదవ స్థానం సూక్రమించింది.

రాష్ట్రాలలోని కేంద్ర ప్రభుత్వోద్యోగులలో కనీసం నూటికి 50 మందిని ఇతర రాష్ట్రాలవారిని నియమించడానికి ప్రభుత్వం చర్యలను తీసికొనాలని మరొక అనధికార తీర్మానం, వ్యక్తుల ఆదాయంపై పరిమితి విధించాలని వేరొక తీర్మానం ప్రతిపాదించబడ్డాయి.

జనవాక్యం

పాలసప్లయి సలహాసంఘంలో పాలవర్తక సంఘానికి ప్రాతినిధ్యం

ఆంధ్రప్రదేశ్ మొత్తంలో పాల సరఫరాదార్లు సుమారు లక్షమంది వున్నారు. వీరు పట్టణప్రజలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు, కాఫీ, భోజన హోటల్సుకు పాలు సరఫరా చేస్తున్నారు పాలు సరఫరా చేయడమేకాక, అనేక కారణాలు పశువులను పెంచడం పాలు ఉత్పత్తి చేయడంలో అసుఖకరం కలిగి వున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాల పథకాలపై రాష్ట్రస్థాయిలో ఒకసలహాసంఘాన్ని 20 మంది సభ్యులతో నియమిస్తున్నట్టు ప్రభుత్వప్రకటన వెలువడింది. ఆ ప్రకటనను చూడగా పాలవర్తక సంఘ ప్రతినిధి సభ్యత్వ మివ్వనున్నట్టు తోచదు.

పాలు, పెరుగు సరఫరా వర్తకులసంఘం ప్రదేశ్ మొత్తంలో పాలఉత్పత్తి సరఫరాదార్లతో సన్నిహిత సంబంధం కలిగివున్నది.

అనాదినుండి పాల పరిశ్రమతో నిత్యం సంబంధం కలిగివున్న పాలఉత్పత్తి సరఫరాదార్ల

బెర్లిన్ సమస్య :

శిఖరాగ్ర సభకు అమెరికా షరతులు

ముందుగా చర్చలకు ప్రాతిపదికలు నిర్ణయం కావాలని కెనెడీ వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 10—

గత సోమవారంనాడు సోవియెట్ ప్రధాని నికితా క్రుశ్చెవ్ చేసిన రేడియో ప్రసంగంలో బెర్లిన్ సమస్యా పరిష్కారానికి కొత్త ప్రతిపాదనలు ఏవీలేవని ప్రెసిడెంట్ కెనెడీ నేడిక్కడ అన్నారు.

పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన, బెర్లిన్, తదితర సమస్యలపై పశ్చిమ రాజ్యాలతో సంప్రదింపులు జరపాలన్న తన వాంఛను క్రుశ్చెవ్ వ్యక్త పరిచారని అన్నారు.

ఈసమస్యలను పరిష్కరించడానికి దౌత్య పద్ధతి లన్నింటినీ వినియోగించాలని అమెరికా గట్టిగా నమ్ముతున్నదని ప్రెసిడెంట్ కెనెడీ చెప్పారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధ ఒప్పందంపై తూర్పు, పశ్చిమ దేశాల మధ్య జరుగుతున్న సంప్రదింపుల నిమిత్తం ఆర్థర్ డీన్‌ను తిరిగి జెనీవాకు పంపుతున్నట్లు ప్రెసిడెంట్ కెనెడీ నేడు ప్రకటించారు.

తూర్పు, పశ్చిమ దేశాల మధ్య శిఖరాగ్ర సంప్రదింపులను గురించి మీ వైఖరి ఏమిటని ప్రశ్నించగా ప్రెసిడెంట్ కెనెడీ, ఆ చర్చల వల్ల కొంత మేలు కలుగుతుందనే నమ్మకం కలిగే విధంగా ప్రాథమిక ప్రాతిపదికలు పూర్తిఅయితే తప్ప శిఖరాగ్ర సమావేశంవల్ల ప్రయోజనం వుండదని సమాధాన మిచ్చారు.

పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం గురించి ప్రస్తావిస్తూ, బెర్లిన్, తదితర సమస్యల విషయంలో పశ్చిమ దేశాల విధానాల మధ్య సమన్వయం సాధించడానికి ఉపయోగపడే పక్షంలో అట్టి శిఖరాగ్ర సభ జరగడం వాంఛనీయమేనని ఆయనఅన్నారు

అమెరికాలో నిర్బంధ సైనిక సమీకరణ

వచ్చేనెలలో 25 వేలమంది రిక్రూటింగ్

వాషింగ్టన్, ఆగస్టు 11—వచ్చే సెప్టెంబర్‌లో 25 వేలమందిని నిర్బంధ సైనిక సమీకరణ పథకంలో చేర్చుకొన వున్నట్టు అమెరికా రక్షణశాఖ నిన్న ప్రకటించింది.

కొరియా యుద్ధం తరువాత ఒక్కనెలలో ఇంతమందిని రిక్రూటు చేసుకొనడం ఇదే మొదటిసారి.

1953 జూన్‌లో మాత్రం 32 వేలమందిని రిక్రూటు చేశారు.

అమెరికా రక్షణ బడ్జెటుకు కాంగ్రెసు ఆమోదం

వాషింగ్టన్, ఆగస్టు 11—1961 జులై 1 వ తేదీతో ప్రారంభమైన ఆర్థిక సంవత్సరానికి జాతీయ రక్షణ బడ్జెటును నిన్న అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలు ఆమోదించినవి.

రక్షణ బడ్జెటు కింద మొత్తం 4866 కోట్ల 25 లక్షల 56 వేల డాలర్లు కేటాయించబడినవి. ఇందులో ప్రెసిడెంట్ కెనెడీ రక్షణ వ్యయంకింద అడగంగా కోరిన మొత్తం కూడా వున్నది.

నేడు ఈ ఓటింగు పూర్తి కావడంతో ఇక జాతీయ రక్షణ శాసనంపై ప్రెసిడెంట్ కెనెడీ సంతకం పెట్టవలసి వున్నది.

అణుశక్తి రహస్యాలు : కెనెడీ కొత్త ఉత్తరువు

విదేశాలకు అణుశక్తి సమాచారాన్ని అందజేయడం విషయంలో తనకు వీలో అధికారాలు సంక్రమింపజేసే ఒక ఉత్తరువుపై ప్రెసిడెంట్ కెనెడీ నిన్న సంతకం చేశారు.

ప్రెసిడెంట్ ఆమోదంతో నిమిత్తం లేకుండానే రక్షణశాఖ, అణుశక్తి సంఘం ఇదివరకు విదేశాలకు అణుశక్తి సమాచారాన్ని అందజేయడానికి వీలుండేది.

ఈ పద్ధతిని ప్రెసిడెంట్ కెనెడీ ఎందుకు మార్చారో వైట్‌హౌస్ వివరించలేదు.

రోదసిలో రష్యా ముందడుగు

ప్రెసిడెంట్ కెనెడీ ఒప్పుకోలు

వాషింగ్టన్, ఆగస్టు 11—రోదసి విజ్ఞానంలో అమెరికాకంటె రష్యా కొన్ని నెలలు ముందున్నదని ప్రెసిడెంట్ కెనెడీ నేడు అంగీకరించారు.

తమపట్ల వ్యతిరేకంగావున్న దేశం రోదసి విజ్ఞానంలో ముందుకు పోవడానికి తాము అంగీకరించలేమని, ఈ విషయంలో అభివృద్ధిని సాగించడానికి తాము కోట్లకొద్దీ డాలరు ఖర్చు పెడుతున్నామని ఆయన నొక్కివక్కాణించారు.

రోదసి శాంతియుత ప్రయోజనాలకే వినియోగించాలని త్వరలో అమెరికా సమితిలో ప్రతిపాదించనున్నదని ఆయన వెల్లడించారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం

అమెరికా లేఖకు రష్యా సమాధానం

మాస్కో, ఆగస్టు 10— అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధ సమస్యను, సంపూర్ణ నిరాయుధీకరణ సమస్యతోబాటే చర్చించాలని రష్యా నేడు పునరుద్ఘాటించింది

ఈ విషయంపై అమెరికాకు పంపిన ఒక లేఖలో రష్యా స్పష్టంగా తెలియజేసింది అమెరికాకు వ్రాసిన లేఖను నేడు ప్రకటించారు జులై 15 వ తేదీన అందిన అమెరికా లేఖకు సమాధానంగా రష్యా ఈ లేఖను పంపించింది. రష్యా లేఖను "ఇజ్వెస్తియా" ప్రచురించింది.

అమెరికా తన పూర్వ వైఖరినే అంటిపెట్టుకొని వుందని, ఈ సమస్యాపరిష్కారానికి ఎటువంటి సంసిద్ధత చూపించడం లేదని ఆ లేఖలో విమర్శించారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై సంతకాలు జరగకపోవడానికి అమెరికాయే కారణమని, ప్రస్తుత పరిస్థితికి అమెరికా, బ్రిటన్‌లు బాధ్యత వహించవలసి వుంటుందని రష్యా ఆరోపించింది

స్పెయిన్ విముక్తికి ఉద్యమం

అంతర్యుద్ధంనాటి ప్రసిద్ధ సేనాని ప్రకటన

పారిస్, ఆగస్టు 11—శ్వాసిస్ రివల్లిక్ (ఫ్రాంకోకు ముందటివి) సాయుధ సేన లన్నిటికి తాను ఆధిపత్యం వహిస్తున్నానని అంతర్యుద్ధకాలంనాటి ప్రసిద్ధ సైనిక నాయకుడు "ఎల్ కాంపెసీనో" నిన్న ప్రకటించాడు.

ఉత్తర స్పెయిన్‌లో నిన్న జరిగిన ఒక దాడిలో ఒక శ్వాసిస్ సైనికుడు మరణించడం మరొకరు గాయపడడం జరిగిన తరువాత అతడి ప్రకటనవెలువడింది. నిన్న ఉదయం ఒక శ్వాసిస్టుగస్తీ దళాన్ని ముట్టడించిన విప్లవకారుల దళం ఫ్రెంచి సరిహద్దునుంచి స్పెయిన్‌లో బాలా లోపలివరకు దొచ్చుకుపోయిందని వార్తలు తెలుపుతున్నవి

"ఎల్ కాంపెసీనో" అంతర్యుద్ధంలో 46 వ డివిజన్ నాయకుడు. అతను కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు. ఫ్రాన్సులో ఇప్పుడతడు కార్మికుడుగా వుంటున్నాడు.

స్పెయిన్ పునరాక్రమణకు పని చేస్తున్న గెరిల్లా దళాలకు తాను నాయకత్వం వహించుతున్నట్టు అతడు తెలియజేశాడు.

తూర్పు పాకిస్తాన్‌లో సెన్సార్ నిబంధనలు

లోకసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 11— భారత విదేశాంగ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ, తూర్పు పాకిస్తాన్‌లో సెన్సార్‌షిప్ విధింపువలన ఉత్పన్నమైన పరిస్థితిని ఇండియాప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నదని తెలియచేశారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి ఇండియాకు పంపే ప్రెస్ టెలిగ్రామ్స్ పై సెన్సార్ షిప్ విధించారు. పాకిస్తాన్‌లో పత్రికలను ప్రభుత్వం కంట్రోలు చేస్తున్నది ఢాకాలోని విదేశీ పత్రికా విలేకరులకు కూడా సెన్సార్ నిబంధనలు వర్తింపచేశారు.

ఇండియాలో పత్రికలకు సంపూర్ణమైన స్వేచ్ఛ వున్నది. అటువంటి నిబంధనలేవీ వాటిపై విధించలేదు.

క్యూబాపై అమెరికా దురాక్రమణ యత్నం

సమితికి హవానా ఫిర్యాదు

న్యూయార్క్, ఆగస్టు 11—తన పై దురాక్రమణ జరపడానికి, అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకొనడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని, ఈ విషయాన్ని జనరల్ అసెంబ్లీదృష్టికి తీసుకువెళ్లాలని క్యూబా మొన్న మరొకసారి విజ్ఞప్తి చేసింది

సెప్టెంబర్ 18 నుంచి ప్రారంభమయ్యే జనరల్ అసెంబ్లీ సర్వసభ్యసమావేశాలలో క్యూబాపై అమెరికా దురాక్రమణ ప్రయత్న సమస్యను చేర్చాలని క్యూబా ప్రతినిధివర్గం కోరింది.

జంటధాతువుల విడతీత

భారతీయ శాస్త్రజ్ఞుని విజయం

మాంట్రియల్, ఆగస్టు 10— టాంటలం, నియోబియమ్ అనే రెండు జంట మూలపదార్థాలను వేరు చేసే కొత్త పద్ధతిని తాను కనిపెట్టినట్టు భారతీయ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. మజుందార్, 18 వ అంతర్జాతీయ రసాయనికశాస్త్ర మహాసభకు తెలియజేసినట్టు నిన్న నిక్కడ ప్రకటించారు

భూమి పొరలలో ఈ రెండు ధాతువులు ఒక దానితో ఒకటి మిళితమై కనిపిస్తాయి వీటి నింత వరకు శాస్త్రజ్ఞులు విడదీయలేక పోతున్నారు. ప్రత్యేకమైన "మోతెక్యూల్స్" (కణాలు)ను పటకారులవలె ఉపయోగించి వాటిని విడదీయడంలో కలకత్తా, జాదవ్‌పూర్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ మజుందార్ కృతకృత్యులయ్యారు.

టాంటలంను "ఎలక్ట్రోలిటిక్ రెక్టిఫైయర్లు," నియాన్‌ట్యూబ్ ఎలక్ట్రోడ్స్, విరిగిన ఎముకలను కృత్రిమంగా అతకడం మున్నగు వాటిలో ఉపయోగిస్తారు. నియోబియమ్‌ను ఉక్కు, క్రోమ్‌లను మిశ్రలోహంగా తయారు చేయడంలో ఉపయోగిస్తారు.

విడదీయడంలోని క్లిష్టతనుబట్టి ఒక ధాతువుకు "టాంటలం" అనే పేరును, గ్రీకు పురాణాలలోని టాంటలస్ కుమార్తె పేరు నియోబ్‌నుబట్టి మరొక ధాతువుకు నియోబియం పేరును శాస్త్రజ్ఞులు పెట్టారు.

దక్షిణాఫ్రికాలో భారతీయుల దుస్థితి

వెర్వోర్డ్ ప్రభుత్వం మూగనోము

న్యూఢిల్లీ, ఆగస్టు 11—దక్షిణాఫ్రికాలో భారతీయుల స్థితిగతులను గురించి దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో సంభాషణలు జరపడానికి భారత ప్రభుత్వం చేసిన యత్నం విఫలమైంది.

సమితిలోని దక్షిణాఫ్రికా ముఖ్యప్రతినిధి ద్వారాను, లండన్‌లోని దక్షిణాఫ్రికా రాయబారి ద్వారాను దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ఇండియా తన కోరికను తెలియ చేసింది. కాని, అక్కడనుంచి దీనికి జవాబురాలేదు.

లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో నిన్న విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ ఈ విషయాన్ని తెలియపరిచారు.

తాయిలెండ్‌కు రాకెట్లు

అమెరికాను కోరవచ్చునని రక్షణ మంత్రి ప్రకటన

బాంకాక్, ఆగస్టు 11— నేల మీద నుంచి ప్రేల్చే రాకెట్‌లను సరఫరా చేయవలసిందిగా తాము అమెరికాను కోరవచ్చునని తాయిలెండ్ రక్షణమంత్రి జనరల్ థానోట్ కిట్టికచోర్న్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

తాయిలెండ్ వైమానికి గారిలో ప్రేల్చే రాకెట్‌లు వున్నాయా అని ఒక విలేకరి ప్రశ్నించగా ఆయన పై విధంగా సమాధానమిచ్చారు.

కష్ట సమయాలలో రక్షణకు అవసరమని తాము భావిస్తే తాయిలెండ్ ఈ రాకెట్లును కోరగలదని ఆయన తెలియచేశారు.

ఈ విషయాలను తాయిలెండులో వున్న అమెరికా సైనిక స్థావరం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని జనరల్ థానోట్ పేర్కొన్నారు.

ఉత్తర రొడీషియాలో పోలీసు కాల్పులు

ముగ్గురు ఆఫ్రికన్‌ల మృతి

సాలిస్‌బరీ, ఆగస్టు 11— ఉత్తర రొడీషియా పోలీసులు మొన్న బిన్వాలీ నదీ వంతెనలో ఒక గుంపుపై కాల్పులు జరపగా ముగ్గురు ఆఫ్రికన్‌లు మరణించారని, ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడని నిన్న ఇక్కడ పోలీసులు ప్రకటించారు.

పదిమంది శ్వేతజాతీయులకు రక్షణగా ఈ పోలీసులు వెడుతుండగా ఆఫ్రికన్‌లు రాళ్లతోనూ, గొడ్డళ్లతో తమపై దాడి చేశారని పోలీసులు చెబుతున్నారు.

కాసామాడు 70 మైళ్ళదూరంలో మొన్న ఒక బస్సును కాల్చివేశారని కూడా పోలీసులు తెలియచేశారు

కరాచీ, ఆగస్టు 10— ఇనుప కడ్డీలను చేసుకు వెడుతున్న ఒక ట్రక్కు మొన్న లాహోర్‌లో కొందరు మీదుగా వెళ్ళినందున ఐదుగురు మరణించారని, మరొక నలుగురు గాయపడ్డారని తెలుస్తున్నది.

"దేశాన్ని చీల్చి, స్వతంత్రరాజ్య స్థాపనను కోరితే శిక్ష"

—ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

దేశంలోని ఏ ప్రాంతమైనా ఇండియన్ యూనియన్‌నుంచి విడిపోవాలని ప్రచారంచేసే వ్యక్తులను శిక్షించాలని నేడిక్కడ జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశం అంగీకరించింది.

ఈ విషయంలో కొద్ది రోజుల తర్వాత ఇంకా పరిశీలన జరగగలదని, బహుశా జనరల్ ఎన్నికల అనంతరం చర్య తీసికొనడం జరుగుతుందని తెలుస్తున్నది.

జాతీయ సమైక్యానికి సంబంధించిన సమస్యలను గురించి పరిశీలించే నిమిత్తం మూడు రోజులు జరిగే ముఖ్యమంత్రుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది.

ఇంజనీరింగ్, వైద్యం, ఆటపీ శాఖలకు అఖిల భారత స్థాయిని మూడు సర్వీసులు ఏర్పాటు చేయాలన్న సూత్రాన్ని ఈ సమావేశం అంగీకరించింది.

ప్రతి హైకోర్టులోను ఇతర రాష్ట్రాలకు చెందిన కొందరు జడ్జీలను నియమించడం వాంఛనీయమనికూడా వీరు ఆమోదించారు. ఈ రెండు సిఫారసులను రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం చేసింది.

ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి, ఇతర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరైనారు.

ప్రధాని నెహ్రూ తన ప్రారంభోపన్యాసంలో, దేశ సమైక్యానికి సంబంధించిన సాంస్కృతిక, విద్యావిషయక భాష, పరిపాలనా విషయక అంశాలనుగురించి ప్రస్తావించినట్టు హోం మంత్రిత్వశాఖ విడుదల చేసిన పత్రికావార్త తెలుపుతున్నది. మతవాదాన్ని గురించి కూడా శ్రీ నెహ్రూ ప్రస్తావించి అఖిలభారత స్థాయిలో ఈ సమస్యను పరిశీలించాలని కోరారు.

గతసారి ముఖ్యమంత్రుల సమావేశం జరిగిన తర్వాత మతవాద నిర్మూలన విషయంలో ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం తీసికొన్న చర్యలను హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి వివరించారు.

ఇప్పట్లో మతవాద పార్టీలను నిషేధించాలని ప్రభుత్వం భావించడం లేదని హోంమంత్రి చెప్పినట్టు తెలుస్తున్నది.

దేశంనుంచి ఒక ప్రాంతాన్ని వేరుచేయాలని వాదించే వ్యక్తులను, సంఘాలను దేశద్రోహ నేరంక్రింద శిక్షించాలని ఒకడు సూచించారు. ఈ సందర్భంలో మద్రాసులోని ద్రవిడ మున్నేత్ర కజగంవారి చర్యల ప్రసక్తి కూడా వచ్చింది. వాటి నంతగా పట్టించుకొనరాదని, చూసీ చూడనట్టుపోతే అవే అంతరిస్తాయని మద్రాసు ముఖ్యమంత్రి, హోంమంత్రి చెప్పారట

జాతీయ సమైక్య సాధనకోసం ఇటువంటి సందర్భాలలో శిక్ష చర్యలు తీసుకొనాలంటే తీసుకొనవచ్చు కాని జనరల్ ఎన్నికలు ముగిసేవరకు ఆగడం మంచిది. లేకపోతే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే ప్రభుత్వం వీటిని రూపొందించిందని అనుమానించడానికి అవకాశం ఏర్పడుతుంది.

అఖిలభారత సర్వీసుల స్థాపన విషయంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం చేసిన సిఫార్సులను ప్రధాని నెహ్రూ వివరించారు. ఇంజనీరింగ్, వైద్యం, ఆటపీ శాఖలలో ఆటువంటి సర్వీసులను ఏర్పాటు చేయాలని ఆ సంఘం సూచించింది.

ఈ అంశాన్ని సూత్రప్రాయంగా అందరూ ఆమోదించినప్పటికి, ఇందులోవున్న కొన్ని యిబ్బందులను కొందరు ముఖ్యమంత్రులు ఉదహరించారట. ఐ. ఏ. యస్, ఐ. పి. యస్ సమానాలలో ఈ సర్వీసులను ప్రారంభిస్తే రాష్ట్రాలకు వాటిపై కంట్రోలు వుండదని సూచించడం జరిగింది.

కొత్త సర్వీసులను ఐ. ఏ. యస్. సమానాలోనే స్థాపించవలసిన అవసరం లేదని ప్రధాని వివరించారట.

ఒకరకమైన కోటా పద్ధతి అనుసరించాలని ఈ సర్వీసులలో అన్ని రాష్ట్రాలకు తగినంత ప్రాతినిధ్యం వుండేట్టు చూడాలని కొందరు సలహా ఇచ్చారు. ప్రతి స్టేట్ సర్వీసులోని కొందరు రాష్ట్రేతరులు అుండాలని, అది ప్రధాన విషయమని ప్రధాని సూచించారట.

ఇప్పుడున్న అఖిలభారత సర్వీసులలో రొటేషన్ పద్ధతిని ఖచ్చితంగా అమలుపరచాలని అనేకమంది ముఖ్యమంత్రులు కోరారు. ఈ పద్ధతి ప్రకారం రాష్ట్ర సర్వీసులోని అధికారులను కొంతకాలం పని చేయడానికి కేంద్రానికి పంపడం జరుగుతున్నది. కేంద్రంలో వారికి అప్పజెప్పిన పని అయిపోయిన తర్వాత న్యాయంగా వారు తిరిగి రాష్ట్ర సర్వీసులోనికి రావాలి

అయితే ఆచరణలో ఇలా జరగడం లేదు. ఒకసారి కేంద్రానికి వెళ్ళిన ఉద్యోగులు తిరిగిరావడంలేదు. ఏదో ఒక మిషపై అక్కడే తిష్ఠవేస్తున్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చే వేతనాలలో వివరితమైన వ్యత్యాసం వుండడమే ఇందుకు కారణం. దీనివలన అసలు లక్ష్యమే చెడుతున్నదని ముఖ్యమంత్రులు చెప్పారు. అందువలన రొటేషన్ పద్ధతిని ఖచ్చితంగా అమలుపరచాలని వారు కోరారు.

జడ్జీలుగా రాష్ట్రేతరులు

ప్రతి హైకోర్టులోను రాష్ట్రం వెలువలి వారిని కొందరిని జడ్జీలుగా నియమించాలనే సూచనకు ముఖ్యమంత్రులు అనుకూల్యం తెలిపారట. జడ్జీలను ఒకచోటనుంచి మరొకచోటకు బదిలీచేసే అధికారం రాష్ట్రపతికి ఎలాగూ వున్నది కాబట్టి దాని నుపయోగించి ఈ కార్యాన్ని సాధించవచ్చునని అభిప్రాయపడ్డారు

అల్పసంఖ్యాకుల విద్యా సాంస్కృతిక హక్కులను కాపాడ్డానికి రాజ్యాంగంలో పొందుపరచిన సూత్రాలను ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రుల దృష్టికి తెచ్చారు. అల్పసంఖ్యాకులు తగినంతగా వున్నచోట వారి మాతృభాషలో విద్యా బోధనకు రాష్ట్రాలు సౌకర్యాలు కల్పించాలని నెహ్రూ సూచించారు.

ప్రాంతీయ భాషను ఉన్నత విద్యాభ్యాసంలో బోధన భాషగా ప్రవేశ పెట్టడానికి జరుగుతున్న ప్రయత్నాలను ప్రధానమంత్రి ప్రస్తావించి, దీనివలన అధ్యాపకులు, విద్యార్థులు ఒక చోటనుంచి మరొకచోటకు వెళ్లే అవకాశం వుండదని ఏప్రాంతానికాప్రాంతం వేరు పడి పోతుందని చెప్పినట్టు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రులపట్ల రేపు ఉదయం కూడా జరుగుతుంది.

అల్జీరియా సమస్య

సెప్టెంబర్‌లో సమితి చర్చించగల అవకాశం

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 11—సెప్టెంబరు 19 వ తేదీన ప్రారంభం కానున్న జనరల్ అసెంబ్లీ సాధారణ సమావేశంలో అల్జీరియా సమస్యను చర్చకు పెట్టడానికి ఆఫ్రో-ఆసియన్ వర్గం నిన్న నిర్ణయించింది.

ఈ వర్గం అధ్యక్షుడైన గినీ ప్రతినిధి మిచీకోరె ఈ విషయాన్ని వెల్లడిస్తూ, అల్జీరియా వివాదాన్ని అజెండాలో చేర్చవలసిందని లాంఛనంగా ఈవేళ ప్రతిపాదించనున్నామని చెప్పారు.

ఎకరానికి 72 మణుగుల గోధుమ

జైపూర్, ఆగస్టు 11— జైపూర్‌కు చెందిన భోరీలాల్ గోలీమార్ అనే 50 ఏళ్ళ రైతు ఒక్క ఎకరంలో 72 మణుగుల గోధుమ పండించి కొత్త రికార్డు స్థాపించాడు.

అణుయుగంలో మానవుని మనుగడ

సౌభ్రాతృసాధన ద్వారానే సాధ్యమని రక్షణ మంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11 — కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె కృష్ణమీనన్ నిన్న ఇక్కడ ఒకసభలో ప్రసంగిస్తూ ప్రపంచ ప్రజలు ఐక్యరాజ్యసమితి ద్వారా కలిసిమెలిసి, ఒకరికొకరు సహకారం చేసుకొంటూ వుండనిచో ప్రస్తుత అణుయుగంలో మానవజాతి యావత్తూ పూర్తిగా నిర్మూలం కాగలదని హెచ్చరించారు.

"ఏ విశ్వసౌభ్రాత్రం సాధించడంకోసం సమితిని స్థాపించామో ఆ సౌభ్రాత్రం అంతర్జాతీయ వ్యవహారాలలోనేకాక, జాతీయ వ్యవహారాలలో కూడా నెలకొనడం తప్పనిసరి ప్రతిపాదుడు సహనశీలాన్ని పాటించడం, ఒకరి నొకరు గౌరవించు కొనడం మొదలుగాగల మహోన్నత గుణాలను ఎల్లప్పుడూ పాటించాలి." అంటూ శ్రీ కృష్ణ మీనన్ ఉద్బోధించారు.

నాలుగురోజులుగా ఇక్కడ జరుగుతున్న ప్రపంచ పారశాలల సమాఖ్య ముగింపు సమావేశంలో మాట్లాడుతూ, రక్షణమంత్రి పార్శ్వప్రజాశక్తిలో ఒక భాగంగానే సమితి ఉన్నతశాఖయాలనుకూడా పరించాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విజ్ఞప్తిచేశారు.

చెస్టర్ బౌల్స్

వాషింగ్టన్‌కు పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 11— అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి చెస్టర్ బౌల్స్ నిన్న ఇక్కడనుంచి వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్ళారు

మూడు రోజులపాటు ఇక్కడ జరిగిన అమెరికా రాయబారుల ప్రాంతీయ సమావేశం చాలా సంతృప్తికరంగా జరిగినట్టు బౌల్స్ తెలియ జేశారని అమెరికా సమాచార శాఖ ప్రకటించింది.

అమెరికా విదేశాంగ విధానం, అంతరంగిక పారిపాలనా సమస్యలు గురించి ఆ సమావేశంలో ప్రదానంగా చర్చలు జరిగాయి.

కోలంబో, ఆగస్టు 11—సింహళంలో ప్రదర్శనకు తీసుకొనివచ్చిన బుద్ధ భగవానుని పవిత్ర దంతాన్ని తిరిగి నిన్న చైనాకు తీసుకొని వెళ్లారు.

లక్షమంది అంగోలా రక్షణార్థుల పలాయనం

కాంగోకు బయలుదేరి వస్తున్నట్టు సమితి పరిశీలక సంఘం అధ్యక్షుని వెల్లడి

లియోపాల్డ్‌విల్, ఆగస్టు 11—

అంగోలాకు చెందిన లక్షమందికిపైగా శరణార్థులు కాంగోకు వెడుతున్నారని, వీరికి రెడ్‌క్రాస్ సంస్థ సహాయం చేస్తున్నదని ఐక్యరాజ్యసమితికి చెందిన అంగోలా పరిస్థితుల పరిశీలక సంఘం అధ్యక్షుడు శ్రీ రాల్ఫ్ ఎంకెల్ వెల్లడించారు.

ఈ సంఘంలో సూడాన్, దహోమీ ప్రతినిధులుకూడా సభ్యులు. వీరు అంగోలాలో ప్రవేశించడానికి పోర్చుగల్ నిరాకరించింది అందువల్ల, వీరు అంగోలా పరిస్థితిని గురించి ఇక్కడనుంచే సమాచార సేకరణ చేస్తారు.

ఈ సంఘ సభ్యులు ఇక్కడికి వచ్చే అంగోలా శరణార్థులను కలుసుకుంటారు అంతేకాక, కాంగో-అంగోలా సరిహద్దులలో పర్యటిస్తారు.

ఇది యిలా వుండగా, అంగోలా శరణార్థులనుపట్టుకొనడానికి కాంగోలో ప్రవేశించిన నలుగురు పోర్చుగీసు సైనికులను కాంగో సైన్యం అరెస్టు చేసింది.

పోర్చుగీసు సైనికులను నిర్బంధించిన సైనిక ప్రధాన కార్యాలయం వెలుపల నిన్న సందలాది కాంగోలీలు, అంగోలా శరణార్థులుచేరి "అంగోలాలోని మాసోదరులను మీరు హత్యచేస్తున్నారు!" అంటూ నినాదాలు చేశారు

అంగోలా జాతీయ విప్లవాన్నిఅణచివేయడానికి పోర్చుగల్‌కు ధనం, విమానాలను దక్షిణాఫ్రికా సప్లయి చేస్తున్నదని ఐక్యసమితికి చెందిన అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

అంగోలా జాతీయోద్యమానికి కపటమాయ ప్రభుత్వం ఇదివరకు ఎలాంటి సహాయం చేసేదికాదు అయితే కాంగో కొత్త కేంద్ర ప్రభుత్వం ఇక తమ ఉద్యమాన్ని పూర్తిగా బలపరచగలదని అంగోలా శరణార్థుల నాయకుల ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సభ

టిటో, నాసర్‌ల ఆహ్వానానికి ప్రధాని నెహ్రూ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు11—సెప్టెంబర్ ఒకటవ తేదీన బెల్‌గ్రేడ్‌లో జరగనున్న తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సభకు హాజరు కావలసిందిగా మార్షల్ టిటో, ప్రెసిడెంట్ నాసర్‌లు పంపిన ఆహ్వానానికి ప్రధాని నెహ్రూ అధికార పూర్వకంగా తమ ఆమోదాన్ని తెలిపారు మార్షల్ టిటో, ప్రెసిడెంట్ నాసర్‌ల ఆహ్వానాన్ని ప్రధాని నెహ్రూ అంగీకరించినట్టు నిన్న అధికారి పూర్వకంగా తెలియజేశారు.

ప్రధాని నెహ్రూవెంట రక్షణ మంత్రి శ్రీ వి కె. కృష్ణమీనన్, విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ కె. నెహ్రూ, ఉప కార్యదర్శి కూడా వుంటారు.

ఈ శిఖరాగ్ర సభకు ముందు దానిలో పాల్గొనే దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరుగనుంది

లొంగాయి, ఆగస్టు 11—ప్రజాసోషలిస్టు పార్టీ మొన్ననిక్కడ 1942 సంవత్సరం ఆగస్టు 9 వ తేదీ ఆందోళన దిన వార్షికోత్సవాన్ని జరిపింది.

బిజెర్టాపై చర్చకు 21 వ తేదీని జనరల్ అసెంబ్లీ సమావేశం

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 11—

బిజెర్టాపై ఫ్రాంకో - టునీసియన్ వివాదాన్ని గురించి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం 21 వ తేదీన జరగాలని ఇప్పుడు నిర్ణయం కాగా, ఏ రకమైన తీర్మానమైతే సభచేత ఆమోదింపజేయగలమా అని ఆఫ్రో-ఆసియన్ ప్రతినిధులు నిన్న లాబీలలో చర్చించారు.

బిజెర్టానుంచి ఫ్రెంచి వారి నిష్క్రమణను సాధ్యం చేయడమనే ఏకైక లక్ష్యం ప్రాతిపదికగా ఫ్రాంకో - టునీసియన్ చర్చలు ప్రారంభం కావాలంటున్న టునీసియా వాదాన్ని అంగీకరిస్తూనే నిరపేక్ష పదజాలంతో తీర్మానాన్ని ప్రవేశపెడితే జనరల్ అసెంబ్లీలో మూడింట రెండు వంతుల మెజారిటి లభించగలదని ఇప్పటివరకు జరిగిన ఇష్టాగోష్ఠి సంభాషణలు ఆఫ్రో-ఆసియన్ ప్రతినిధులకు విశ్వాసం కలిగించినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రత్యేక సమావేశం అనవసరమని, ఇరువైపుల మధ్య ప్రత్యక్ష సంభాషణల ద్వారా సమస్యను పరిష్కరించుకొనవచ్చునని అమెరికా అభిప్రాయపడుతున్నప్పటికి తన అభిప్రాయాన్ని ఆమోదించని దేశాలను అది వత్తిడి చేయడంలేదని అమెరికన్ వర్గాలు లాబీలలో తెలియచేశాయి.

ప్రత్యేక సమావేశం జరపాలనే విజ్ఞప్తిని బ్రెజిల్ సమర్థించడం, ఎటూ తేల్చుకొనలేని వారికి మార్గదర్శకమైందని లాటిన్ అమెరికన్ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

బిజెర్టాపై సమితి చర్చలో ఫ్రాన్సు పాల్గొనదట

ఫ్రెంచి విదేశాంగమంత్రి మర్షల్ నిన్న పారిస్‌లో మాట్లాడుతూ, జనరల్ అసెంబ్లీలో బిజెర్టా సమస్యపై చర్చ జరిగితే ఫ్రాన్సుకు అందులో పాల్గొనే ఉద్దేశంలేదని తెలియచేశారు.

బిజెర్టాలో సాధారణ పరిస్థితి నెలకొల్పడానికి టునీసియా ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొనడమే ఫ్రెంచి ప్రభుత్వ అభిమతమని ఆయన అన్నారు.

బిజెర్టా వివాదం

పరిష్కారానికి ఫ్రెంచి ఆఫ్రికన్ రాజ్యాల కృషి

అబిద్జాన్, ఆగస్టు 11— ఫ్రాన్సు, టునీసియాల మధ్య సంభాషణలు జరగాలని, బిజెర్టా స్థావరాన్ని ఖాళీచేయడానికి సహేతుకమైన కాలపరిమితి నిర్ణయించాలని సమష్టిగా ఫ్రెంచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి ఆఫ్రికాలోని ఫ్రెంచి మాట్లాడే 12 రాజ్యాలు నిశ్చయించినట్టు తెలుస్తున్నదని టునీసియా సమాచారశాఖ మంత్రి మహమ్మద్ మాన్‌మూది ని

దళిత జాతులకు హెచ్చుగా రిజర్వేషన్లు

విద్యామంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10—వృత్తి కళాశాలలు, ప్రభుత్వ కళాశాలలు పాఠశాలలలో షెడ్యూల్డు తరగతులు హరిజనులకు రిజర్వేషన్లు హెచ్చు చేస్తూ ప్రభుత్వం చేసిన ఉత్తరువును ఆంధ్ర ప్రాంతంలో ఈ ఏడాది అమలు పరచడం సాధ్యంకాలేదని విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

శ్రీ గౌతు లచ్చన్న ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ మోషన్‌కు సమాధానంగా ఆయన ఈ ప్రకటన చేశారు.

ఈ సూచనను ప్రాంతీయ సంఘం పరిశీలనకు పంపామని కూడా విద్యామంత్రి చెప్పారు.

శ్రీ లచ్చన్న మాట్లాడుతూ లోగడ వెనుకబడిన తరగతులకు 25, హరిజనులకు 16 సీట్లు వుండేవని, ఇప్పుడు అవి పరుపరగా 38, 17 లకు పెంచబడినవని, కాని, ఈ హెచ్చింపును ప్రభుత్వం అమలు పరచలేదని అన్నారు.

ఉద్యోగాల విషయంలో కూడా ఇవి అమలు జరగడంలేదని ఆయన విమర్శించారు.

బకింగ్‌హాం కాల్వ అభివృద్ధి

వచ్చే అయిదేళ్ల లో 10 లక్షల వ్యయానికి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 10—తృతీయ ప్రణాళికా కాలంలో బకింగ్‌హామ్ కాల్వ మరమ్మతులు, తదితర నిర్వహణ కార్యకలాపాల నిమిత్తం రాష్ట్రప్రభుత్వం పది లక్షల రూపాయలు ఖర్చుచేయడానికి సంకల్పించిందని విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

శ్రీ ఎస్. వేమయ్య అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

కనీస వేతనాల చట్టం సవరణ

బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 10—రాజ్యసభ ఆమోదించిన కనీస వేతనాల చట్టం సవరణ బిల్లును లోకసభ నేడు ఆమోదించింది. కనీస వేతనాల నిర్ణయానికి కాలపరిమితి విధించడం తొలగించడం ఈ బిల్లు లక్ష్యాలలో ఒకటి.

ప్రకటన

సామర్లకోట గోకవరం 24/4-5వ మైలు రోడ్డు వంతెన నిర్మాణం మొదలైన పనులకు పెండర్లు కోరుతూ కాకినాడలో రహదార్ల శాఖ 1వ సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు తమవ్రతిక జూలై 27వ తేదీ సంచికలో చేసిన ప్రకటన రద్దుపరచబడినది

ప్రకటన

1961-62 సంవత్సరమునకు కొన్ని పనికి రాని బలహీనమైన ఎద్దులు, బర్రెలు, బర్రె దూడలు, గుర్రములు ప్రయోగక్రియలకొరకు అవసరమున్నవి. పై జంతువులను పరపరా చేయదలచినవారు ఆగస్టు 21వ తేదీ మధ్యాహ్నము 2 గంటల లోపుగా కార్యదర్శుల సంప వలెను. పరుడుపైన "జంతువులను ఎల్లయి చేయుటకు టెండరు" అని వ్రాసి పంప వలెను.

దరఖాస్తుపారములు మొదలైన వాటికి రెండు రూపాయలు రుసుముగా చెల్లించి, ఉస్మానియా విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గారి ఆఫీసునుండి పొందవచ్చును

ప్రిన్సిపాల్,
పశువైద్య కళాశాల,
ఉస్మానియా విశ్వవిద్యాలయము,
హైద్రాబాదు - దక్కన్.

ప్రకటన

సికింద్రాబాదులో దేశీ ఉక్కు మరియు ఇనుప సరుకుల స్టాకిస్టుగా నియమింపబడుటకై ఆర్థిక పరిపుష్టిగల వ్యాపారస్థుల నుంచి వ్యాపార సంస్థల నుంచి దరఖాస్తులు కోరబడుతున్నాయి రు. 5.00 లక్షలకు సాల్వన్సీ ఉండి ఉక్కు, ఇనుప సరుకుల వ్యాపారంలో అనుభవం గడించిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది

పూర్తి వివరాలుగల దరఖాస్తు ఫారములను, హైద్రాబాదులోని కంట్రోలు సరుకుల డైరెక్టరు వద్దనుంచి రు. 2.00 లు చెల్లించి పొందవచ్చును.

దరఖాస్తులను అవసరమైన పత్రాలతో జతపరచి 1961 ఆగస్టు 31వ తేదీ వరకు హైద్రాబాదులోని ఆంధ్రప్రదేశ్ కంట్రోల్ సరుకుల డైరెక్టరుకు చేరునట్లు పంపవలెను

(సం) టి. యల్. శంకర్,
కంట్రోలు సరుకుల డైరెక్టరు.

"చెరకు ధర తగ్గించే ఉద్దేశం లేదు"

లోకసభలో జరిగినచర్చకు సమాధానమిస్తూ కేంద్ర మంత్రి శ్రీ పాటిల్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

ఇప్పట్లో చెరకు ధరను తగ్గించాలన్న అభిప్రాయం ప్రభుత్వానికి లేదని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో తెలియచేశారు.

చక్కెరను గురించి నిన్న ప్రారంభమైన చర్చకు మంత్రి సమాధానమిస్తూ చెరకు ఉత్పత్తిదారుల శ్రేయస్సు ప్రభుత్వం చేతిలో భద్రంగా వున్న దన్నారు.

చెరకు ధర పెరిగిన కారణంగా గత రెండు సంవత్సరాలలోను అదనంగా రెండు లక్షల ఎకరాలలో చెరకు పంట పండించారని, అందువల్ల ఆహార ధాన్యాల కింద, వాణిజ్య పంటలకింద వున్న ఎకరాలను క్రమబద్ధం చేసేనిమిత్తం రాష్ట్రప్రభుత్వాలకు అధికార మివ్వడానికి వీలుగా అత్యవసర నరుకుల చట్టాన్ని ఉపయోగించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన తెలిపారు.

చక్కెరమిల్లుల ఉత్పత్తి ఖర్చులను ఇంకా తగ్గించడంద్వారా గాని, పన్నులు తగ్గించడం ద్వారా గాని చక్కెర ధరను తగ్గించడానికి ప్రభుత్వం మార్గాల నన్వేషించి గలదని పాటిల్ చెప్పారు.

ఇప్పుడు ప్రభుత్వానికి చక్కెరపై పన్నుల ద్వారా సాలుకు 46 కోట్ల రూపాయలు లభిస్తున్నదని ఆయన చెబుతూ, ప్రస్తుత పరిస్థితులలో ఈ ఆదాయాన్ని వదులుకొని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఈ లోటును భర్తీ చేసికొనే అవకాశం వున్నదేమో పరిశీలించడం ఆర్థికమంత్రి చేయవలసిన పని అన్నారు.

చెరకు రైతులకు హెచ్చు సౌకర్యాలు

అసెంబ్లీలో వ్యవసాయ మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10—

వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీలో చెరకు కొనుగోలు, సరఫరాలను క్రమబద్ధం చేసే బిల్లును ప్రతిపాదిస్తూ, చెరకు ఉత్పత్తిదారుల స్థితిగతులను అభివృద్ధిపరచడానికి, నాణ్యమైన చెరకును పండించడంలో వారికి తోడ్పడడానికి అవకాశాలను కల్పించడం ఈ బిల్లు లక్ష్యమని వివరించారు.

ఈ బిల్లును నిద్దంచేసేముందు టి. ఎస్. వెంకట సుబ్బారెడ్డి కమిటీ నివేదికను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించిందని ఆయన అన్నారు.

ఈ బిల్లును సంయుక్త పరిశీలక సంఘం ఏకగ్రీవంగా సిఫారసు చేసిందని ఆయన చెప్పారు.

పంచదార ఫ్యాక్టరీలకు కావలసిన చెరకు కొనుగోలు, సరఫరాలను క్రమబద్ధం చేయడానికి ఈ బిల్లు తోడ్పడుతుందని ఆయన అన్నారు.

ఈ బిల్లు ప్రకారం రెండు వారాలలోనే చెరకు ఉత్పత్తి దారులకు ధరను చెల్లించవలసి వుంటుందని, అలా కాని పక్షంలో ఫ్యాక్టరీ మేనేజిమెంటుపై శిక్ష సంబంధమైన చర్యను తీసికొనడానికి వీలు వున్నదని ఆయన వివరించారు.

ప్రభుత్వానికి సలహాలు నిచ్చే నిమిత్తం 17 మంది సభ్యులతో ఆంధ్రప్రదేశ్ చెరకు పంట అభివృద్ధి సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడానికి కూడా అవకాశం కలుగుతుందని, ప్రతి ఫ్యాక్టరీకి ఒక చెరకుపంట అభివృద్ధి సంఘాన్ని, ఒక డిప్యూటీ కేన్ కమిషనర్‌ను ఏర్పాటు చేయవచ్చునని కూడా ఆయన సూచన చేశారు.

వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎక్స్ అఫీషియో కేన్ కమిషనర్‌గా వుంటారన్నారు.

చెరకు పంట ప్రాంతాల అభివృద్ధి పథకాలలో రోడ్డు కార్యక్రమాలను చేర్చాలన్న శ్రీ పి. రాజగోపాలనాయుడు సవరణకు మంత్రి అంగీకరించారు.

నెన్నుకు బదులు వన్నును విధించాలన్న అధికార సవరణను కూడా నోటిమాట వోటింగ్‌లో పక్షవారు ఆమోదించారు తక్కిన సవరణలన్నీ వీగిపోయినవి.

వ్యవసాయమంత్రి చర్చకు సమాధానమిస్తూ, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఇటీవల విశాఖపట్నంలో ఏర్పాటుచేసిన సమావేశంలో చెరకు ఉత్పత్తిదారులకు త్వరితంగా ధరను చెల్లించితీరాలని ఫ్యాక్టరీ యజమానులను ప్రభుత్వం హెచ్చరించిందని తెలియజేశారు.

పంచదార ధరను తగ్గించడానికి చేసే ప్రయత్నాలలో భాగంగా చెరకు ధరలను సవరించాలని కేంద్రంకోరే పక్షంలో చెరకు ధర న్యాయమైనదిగా వుండేటట్లు చూడాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించగలదని కూడా ఆయన చెప్పారు.

పేపర్, తదితర ఉప పరిశ్రమలను స్థాపించడానికి ఫ్యాక్టరీలు కృషి చేసిన పక్షంలో పంచదార ధరను తగ్గించడానికి వీలు వుంటుందని ఆయన అన్నారు.

ప్రారంభంలో శ్రీ వి. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, ఉప ఉత్పత్తులను సద్వినియోగం చేయాలని, "సీస్మా" పథకాన్ని సవరించాలని కోరారు.

శ్రీ రాజగోపాలనాయుడు వ్యవసాయదారులకు ఇతోధిక సౌకర్యాలను కల్పించాలని కోరారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నెన్ను ద్వారా లభించే సొమ్మును రాష్ట్ర ప్రభుత్వ సాధారణ నిధులలో కలిపివేయరా దన్నారు

మెట్ట భూములకు శిస్తు రెమిషన్

వినుకొండ తాలూకా గ్రామాలకు సౌకర్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10—గుంటూరు జిల్లా వినుకొండ తాలూకాకు చెందిన ఐనవోలు, సూరేపల్లి, తిమ్మాయపాలెం, వినుకొండ, పెద్దవరం గ్రామాలలో మిడతల దాడులవల్ల పైర్లు దెబ్బతిని నాలుగు అడాలు, అంతకంటె తక్కువ పంట వున్నప్పుడు మెట్ట భూములకు 1.870 వ ఫసలికో పూర్తి శిస్తు రెమిషన్ మంజూరు చేయాలని ప్రభుత్వం ఉత్తరువు చేసినట్లు నే డిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

గౌహతిలో విద్యార్థుల సమ్మె

గౌహతి, ఆగస్టు 10—తమ కోరికలకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించనందుకు నిరసనగా సుమారు 12 కాలేజీల విద్యార్థులు నే డిక్కడ క్లాసులకు వెళ్ళకుండా సమ్మె చేశారు.

తరువాత విద్యార్థులు ఊరేగింపు జరిపారు. ఈ సమ్మె ఊరేగింపు గౌహతి కార్యాచరణ సంఘం ఏర్పాటు చేసింది.

మూడవ ఫైనాన్స్ కమిషన్ ఆగస్టు 10 వ తేదీన సెక్రటేరియట్‌లో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సభ్యులతో చర్చలు జరుపుతున్నప్పటి దృశ్యం

పుస్తకాల ప్రచురణకు ప్రత్యేక సంస్థ ఏర్పాటు

ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు కౌన్సిల్‌లో శ్రీ పట్టాభిరామారావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10—

పుస్తకాల ప్రచురణ నిమిత్తం ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పవలెనన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో తెలియచేశారు.

శ్రీ పి శ్రీరామమూర్తి ప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిస్తూ, తెలంగాణాలోని మెడికల్, ఇంజనీరింగ్ కాలేజిలలో నూటికి మూడువంతులస్థానాలు క్రీశాకారులకు కేటాయించబడిన వన్నారు. ఆంధ్ర ప్రాంతంలో కూడా ఇట్టి కేటాయింపు జరిపే విషయాన్ని వచ్చేసారు పరిశీలించవచ్చు నన్నారు.

తృతీయ ప్రణాళికకింద షెడ్యూల్డు జాతులవారికి, షెడ్యూల్డు తరగతులవారికి ఎల్లను కొనుక్కొనే నిమిత్తం మూడు వందల రూపాయలు చొప్పున ఇవ్వాలని సంకల్పించినట్టు శ్రీ పదాశవన్‌కు సాంఘిక సంక్షేమ శాఖామంత్రి తెలిపారు.

ఎయిడెడ్ సెకండరీ స్కూల్సుకు గ్రాంట్ల విషయంలో సహాయపు గ్రాంట్ల మంజూరు నిబంధనలను సవరించడంపై చేయబడిన సిఫారసులపట్ల ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయం తీసికొనలేదని విద్యామంత్రి చెప్పారు.

అయిదు బిల్లుల ఆమోదం

లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు పశువుల అక్రమ రవాణాన్ని నిరోధించే బిల్లును శాసన సభ్యులకు గృహవసతి కల్పించే బిల్లును, అలవాటుపడిన నేరస్తులను శిక్షించే బిల్లును, ఖనిజాలరాళ్లల అక్రమ అక్రమణను నిరోధించే బిల్లును, జిల్లా బోర్డుల సభ్యుల పదవీ కాలపరిమితిని విస్తరించే బిల్లును అసెంబ్లీ ఆమోదించిన రీతిలోనే ఆమోదించింది.

షెడ్యూల్డు జాతుల ప్రత్యేక సౌకర్యాలు

భూములు విషయమై భోగట్టా సేకరణకు ఏర్పాట్లు

హైదరాబాద్, ఆగస్టు 11—ప్రభుత్వోద్యోగాల విషయంలో షెడ్యూల్డు తరగతులకు, జాతులకు, వెనుకబడిన తరగతులకు మంజూరుచేసిన ప్రత్యేక సౌకర్యాల అమలుకు సంబంధించిన వివరాలను సేకరించే కార్యక్రమాన్ని నిర్వహించే నిమిత్తం స్పెషల్ ఆఫీసర్‌గా మొన్న శ్రీ ఎస్. మూగంటి (రిటైర్డు డి ఏ ఎస్) చార్జి తీసుకున్నారు.

షెడ్యూల్డు జాతులకు మంజూరుచేసిన ఇతర ప్రత్యేక సౌకర్యాల అమలుకు సంబంధించిన భోగట్టాను కూడా ఆయన సేకరిస్తారు. ఈ భోగట్టాను పరిశీలించడానికి ఒక కమిటీని నియమిస్తారు. ఈ కమిటీకి స్పెషల్ ఆఫీసర్ సేకరించిన భోగట్టాను అందజేయవలసి వుంటుంది.

రాజస్థాన్ ముఖ్యమంత్రికి గాయాలు

గుర్గాంవద్ద కారు ప్రమాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 10 — రాజస్థాన్ ముఖ్య మంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేటి సాయంత్రం గుర్గాంకు 15 మైళ్ల దూరంలో కారు ప్రమాదానికి గురి అయ్యారు. ఆయన నుదిటికి గాయాలు తగిలాయి.

ఆయన, మరి ఇద్దరు ప్రయాణంచేస్తున్న కారు రోడ్డు తడిగా వుండడంవల్ల జారి ప్రక్కనున్న పొలాలలోకి పడిపోయింది శ్రీ సుఖాడియా కారు నుంచి బయటకు పడిపోయారు.

ఆయనను గుర్గాం ఆస్పత్రికి తీసుకొని వెళ్ళి చికిత్స జరిపారు. తరువాత ఆయన సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీ వచ్చారు. ఆయన పరిస్థితి సంతృప్తికరంగా వున్నట్టు తెలియజేశారు.

సుఖాడియా ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరు కావడానికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

బీహార్ భూస్వామ్య సంస్కరణల బిల్లు

20 ఎకరాలు గరిష్ఠపరిమితిగా నిర్ణయిస్తూ, ప్రభుత్వ సవరణ

పాట్నా, ఆగస్టు 11— నిన్న బీహార్ రాష్ట్ర శాసనసభలో భూ సంస్కరణల చట్టంలో భూమి గరిష్ఠ పరిమితి నిర్ణయించే బిల్లుకు ఒక అధికార సవరణ ప్రతిపాదించబడింది. రెవెన్యూశాఖ ఉపమంత్రి ప్రవేశపెట్టిన ఈ సవరణలో మొదటి తరగతికి చెందిన భూములకు సంబంధించినంత వరకు భూ పరిమితిని 24 ఎకరాల నుంచి 20 ఎకరాలకు తగ్గించాలని సూచించారు.

రెండవ, మూడవ తరగతి భూములు 36 నుంచి 30 ఎకరాలకు. 48 నుంచి 40 ఎకరాలకు తగ్గిస్తూ సవరణను ప్రతిపాదించారు

బిల్లుపై జరిగిన చర్చలో లోక్యం కల్పించుకుంటూ, గరిష్ఠ పరిమితి నిర్ణయించగా మిగిలిన 14 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వం స్వాధీన పరుచుకొనవచ్చునని మంత్రి తెలియ చేశారు.

"నదీజలాల తగాదా అడ్డంకి కాబోదు"

నాగార్జున సాగర్‌పై శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 11 — ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ ఆర్. వి. రామకృష్ణంరాజు ప్రశ్నకు జవాబు ఇస్తూ నదీజలాల వివాదంవల్ల ప్రస్తుతం మంజూరైవున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు అంచనాలకు విఘాతం కలగబో దన్నారు.

హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మించాలని, డామ్ ఎత్తును 520 అడుగులనుంచి 540 అడుగులకు హెచ్చించాలని, సుమారు 20 లక్షల ఎకరాలను నీటి పారుదలకు వినియోగించాలని నిపుణుల సంఘం సూచించలేదని శ్రీ సుందరయ్య ప్రశ్నించారు నీటన్నిటివల్ల ప్రాజెక్టు నిర్మాణం ఖర్చు 120 కోట్ల రూపాయలకు పెరగవచ్చునని ఆయన చెబుతూ అదనపు ఆదాయాన్ని ఎలా సమకూర్చగలరని ప్రశ్నించారు దీనికి వేరే ప్రశ్న వేయవలసినదని మంత్రి చెప్పారు.

అయితే అంచనాలను సవరించే అవకాశం వున్నదని ఆయన అంగీకరించారు. కుడి కాల్వను ఎగువ ప్రాంతాలకు తీసుకు వెళ్లవలెనని సంకల్పించినందున వని అవు చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినదా అని శ్రీ సుందరయ్య ప్రశ్నించగా దీనికి వ్యవధి ఇవ్వాలని మంత్రి చెప్పారు.

త్వరితంగా ప్రాజెక్టు నిర్మాణం సాగించడంలో ఆర్థికసంబంధమైన చిక్కులే అడ్డు తగులుతున్నవా లేక ఇతర కారణాలున్నవా అని ఇంతకుముందు ప్రశ్నించిన శ్రీమతి అమ్మన్నరాజా మంత్రుల సమాధానాలు అస్పష్టంగా వున్న వన్నారు.

వని అవుచేయవలసినదని కేంద్రం ఆదేశించలేదని మంత్రి చెప్పగలరా అని శ్రీ సుందరయ్య తిరిగి ప్రశ్నించారు. మొదటి దశ పని నిలుపుచేయాలన్న మైసూరు మంత్రి ప్రకటనను గురించి కూడా శ్రీ సుందరయ్య ప్రస్తావించారు.

మంత్రి దీనికి సమాధానమిస్తూ మైసూరు మంత్రి వాదం అర్థం లేనిదన్నారు. అలా ఎన్నడు జరగదని కూడా తెలిపారు. కేంద్రం ఆదేశాన్ని గురించి వ్యవధి ప్రశ్న వేయాలని స్పీకర్ శ్రీ సుందరయ్యకు సూచించగా శనివారంనాడు దానికి సమాధాన మివ్వగలనని మంత్రి హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి ఒక ఉత్తర్వు వచ్చినదని కూడా ఆయన అంగీకరించారు.

చిన్న నీటివనరుల పథకాలు

రాష్ట్ర మూడవ ప్రణాళికలో చిన్న నీటి వనరుల కార్యక్రమాలను 18 కోట్ల 26 లక్షల రూపాయలు కేటాయించినప్పటికీ, వీటికి అదనంగా మరొక 8 కోట్ల రూపాయలను కేటాయించడం జరుగుతుందని ప్రణాళికా మంత్రి శ్రీ పి రంగారెడ్డి తెలియజేశారు

శ్రీ విశ్వేశ్వరరావు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన, రాష్ట్ర తృతీయ ప్రణాళిక మొత్తం 305 కోట్లలోను వివిధ విషయాలకు కేటాయించిన మొత్తాలను సవరించి, ఇందు నిమిత్తం అదనంగా ఏడుకోట్ల రూపాయలను మంజూరు చేయడానికి ప్లానింగ్ కమిషన్ అంగీకరించిందని చెప్పారు.

ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని ఆయన అన్నారు.

బియ్యం ఎగుమతికి వ్యాగన్‌ల కొరత

తాము ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసికొనివచ్చినట్టు అసెంబ్లీలో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10—

వ్యాగన్ల కొరతవల్ల ఆంధ్రనుంచి జరిగే బియ్యం ఎగుమతులు దెబ్బతిన్నాయని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీ సమావేశంలో తెలియజేశారు.

శ్రీ విశ్వేశ్వరరావు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, బియ్యం రవాణాకు ఏర్పడిన వ్యాగన్ల కొరత సమస్యను గురించి కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి గత జూన్ 24 వ తేదీన హైదరాబాద్ వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకొనిరావడం జరిగిందని మంత్రి తెలియజేశారు.

ఈ విషయంగురించి కేంద్ర ఉపమంత్రి రైల్వేబోర్డుకు తెలియజేసినట్టు తెలుస్తున్నదని కూడా వ్యవసాయమంత్రి చెప్పారు.

షెడ్యూల్డ్ తరగతులకు ఆర్థిక సహాయ సంస్థ

ప్రస్తుత ఆర్థిక చిక్కులవల్ల షెడ్యూల్డు తరగతులకు, నోటిఫికేషన్లో చేర్చని జాతులకు ఆర్థిక సహాయసంస్థను ఏర్పాటుచేసే విషయాన్ని ప్రభుత్వం వాయిదా వేసిందని సాంఘిక సంక్షేమమంత్రి శ్రీమతి మసూనా బీగం ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

సమన్వితపాఠ్య ప్రణాళిక

రాష్ట్రంలోని సెకండరీ పాఠశాలలు, హయ్యర్ సెకండరీ పాఠశాలల సమన్వితపాఠ్య ప్రణాళికను వచ్చే విద్యాసంవత్సరం ప్రవేశపెట్టడం జరుగుతుందని శ్రీ వేమయ్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు తెలియజేశారు.

శ్రీ ఎస్. కాశిరెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యామంత్రి, సంగీతంలో లోయర్, హయ్యర్ పరీక్షలను రద్దుచేసి, అయిదు సంవత్సరాల కోర్సును ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం నిశ్చయించిందని చెప్పడిచేశారు.

సంగీత కళాశాల లన్నింటిలోను సంగీత, నృత్యాలకు ఒకే సమన్విత పాఠ్య ప్రణాళికను ప్రవేశపెట్టడంవల్ల ఈ చర్య తీసుకొనడం జరిగిందని ఆయన చెప్పారు.

రాజమండ్రి పేపర్ మిల్లు

రాజమండ్రి పేపర్ మిల్లును విస్తరించడానికి కార్యక్రమానికి సుమారు అయిదు కోట్లరూపాయలు ఖర్చు కాగలదని శ్రీ రాజగోపాలనాయుడు అడిగిన ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున సమాధానమిస్తూ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుతెలిపారు. ఇందునిమిత్తం 294 లక్షల రూపాయల విలువచేసే యంత్రపరికరాలను ఒక జపాన్ సంస్థ వచ్చే ఏప్రిల్‌నెల లోపల సరఫరా చేస్తుందని ఆయన చెప్పారు.

శ్రీ రాజగోపాల నాయుడు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రణాళికామంత్రి శ్రీ రంగారెడ్డి, రాష్ట్రంలోని 96 పంచాయతీలకు హరిజనులు అధ్యక్షులుగా వున్నారని తెలియజేశారు.

మహిళలతో కూడిన పంచాయతీలు

శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు ప్రణాళికామంత్రి సమాధానమిస్తూ అనాతపూర్, మట్టపల్లి పంచాయతీలు పూర్తిగా మహిళాసభ్యులతోనే ఏర్పడిన వన్నారు. అలాగా సంప్రదించబడుతున్నవా అని శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నించగా స్పీకర్ తలగా చేసికొని "మహిళా పరిపాలన ఫేషుగ్గా వుంటుంది" అన్నారు. "నిజానికి పురుషులు నిర్వహించే పంచాయతీలు సక్రమంగా వున్నవా అని మీరు ప్రశ్నించా"లని కూడా ఆయన అన్నారు.

శ్రీలను కోఆప్టుచేసికొనడానికి అవకాశమున్నప్పటికీ ఈ రెండు మహిళా పంచాయతీలలోను ఒక్కొక్క పురుషుని ఎందువల్ల కోఆప్టు చేసికొనరాదని శ్రీ పి. శ్రీరాములు ప్రశ్నించగా దానివల్ల చాలా చిక్కులున్నవనిమంత్రి చెప్పారు.

శ్రీ ప్రకాశం అస్తి నిమజ్జనం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున విద్యామంత్రి సమాధానమిస్తూ ఇంకా మిగిలివున్న శ్రీ ప్రకాశంగారి అస్తికలను ఆయన వర్ధంతి రోజున మూసీనదిలో కలపవలెనని ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. శాస్త్రోక్తంగా ఆ మహానాయకుని అస్తికలను నిమజ్జనం చేయడానికై ప్రభుత్వం వాటిని సేకరించిన దన్నారు.

కర్నల్ భట్టాచార్య విచారణ

కరాచి, ఆగస్టు 11— భారత, పాకిస్తాన్ సరిహద్దులో, పాకిస్తాన్ పోలీసులచే గత ఏప్రిల్ 4 వ తేదీన అరెస్టు కాబడిన, భారత సైనిక గూఢచారి శాఖోద్యోగి, కర్నల్ జి ద భట్టాచార్యను, ఈ నెలలో మిలిటరీ కోర్టు విచారింపనున్నదని నిన్న నిక్కడ తెలియ వచ్చింది.

జాతీయ నౌకా వాణిజ్య సంస్థ

కొత్త సర్వీసుకు శ్రీ సుబ్బరాయన్‌చే ప్రారంభోత్సవం

కలకత్తా, ఆగస్టు 11 — ఇండియా, తూర్పు పాకిస్తాన్, బ్రిటన్, యూరప్ దేశాలకు వెళ్లే కొత్త నౌకాసర్వీసుకు రవాణా, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఏ. సుబ్బరాయన్ మొన్న లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సర్వీసును నేషనల్ షిప్పింగ్ కార్పొరేషన్ నడుపుతున్నది. ఎమ్. ఎ. "విశ్వక్తి"ఓడ బయలుదేరడంతో ఈసర్వీస్ ప్రారంభమౌతుంది.

ప్రస్తుతం ఈ ఓడ బ్రిటన్, ఉత్తర యూరప్ రేవులకు తేయాకు, గోనె సంచులను, సరుకులను తీసుకొని వెడుతున్నది. ఇండియా, బోలెండ్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం పోలెండ్‌కు సరకులను కూడా ఈ ఓడ తీసుకొని వెడుతుంది.

"విశ్వక్తి" విశాఖపట్నం నుంచి వారం పరి లండన్ వెడుతుంది.

ప్రారంభోత్సవ సమయంలో మాట్లాడుతూ డాక్టర్ సుబ్బరాయన్, నౌకా పరిశ్రమాభివృద్ధికి మూడవ ప్రణాళికలో కేటాయించిన 25 కోట్ల రూపాయలను పూర్తిగా వినియోగించుకొనవలసిందిగా ఆ పరిశ్రమకు చెందినవారికి విజ్ఞప్తి చేశారు.

జాతీయ శ్రేయస్సు దృష్ట్యా నౌకా పరిశ్రమకు చెందిన వన్నికీ, ప్రయివేటు రంగాలు రెండూ కలసి పనిచేయాలని ఉద్బోధించారు.

కాంగ్రెస్ వార్తాపత్రిక

దినపత్రిక ప్రచురణకు ఉపసంఘం విముఖత

న్యూఢిల్లీ, ఆగస్టు 11—కాంగ్రెస్ పార్టీ తరపున ఢిల్లీ నుంచి ఇంగ్లీషు దినపత్రిక బదులు ఇంగ్లీషు వారపత్రికను ప్రచురించాలన్న సమస్యపై అఖిలభారత కాంగ్రెస్ కమిటీ వార్తాపత్రిక ఉపసంఘం నిన్న ఇక్కడ చర్చలు జరిపింది.

ఆర్థిక, నిర్వహణ ఇబ్బందు లున్నందువల్ల దినపత్రిక ప్రచురణకు వార్తా పత్రిక ఉపసంఘం విముఖత చూపింది. ఈ ఉపసంఘంలో శ్రీ యు. ఎన్. దేబర్, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్, శ్రీ ఎస్. కె. పాటిల్ ఉన్నారు.

సంద్యాల అసోసియేషన్ మార్కెట్టు ధరలు

సంద్యాల, ఆగస్టు 11—

బియ్యం :		రు.నప్తె.
డిల్లీలోగాలు	(64 పట్లు గల బస్తా 1 కి)	65.00
ఎండకారు వంకెలుబియ్యం	,,	51.00
ముండ్ల వరిబియ్యం	,,	51.00
అపరాలు :		
నూగులు	(64 పట్లు)	80.00
కందులు (1 క్వింటలు ధర ప్యాసుకు)		38.00
శనగలు	,,	45.50
పెసలు	,,	44.00
జొన్నలు	,,	38.00
పసుపు (25 పౌన్లు మణుగు 1 కి)		12.00
వేరుశనగ :		
వేరుశనక్కాయ (84 పౌన్లు బు॥ 1 కి)		28.50
వేరుశనగనూనె (25 పౌన్లు మ॥ 1 కి)		23.00
వేరుశనగపెక్కు (160 పౌన్లు బు॥ 1 కి)		26.75
పత్తి :		
పత్తి పుమర (పా 1680గలపుట్టి)		స్టాకులేదు
పత్తిగింజలు పుమర (పా 1200 గల పుట్టి)		స్టాకులేదు
పత్తి నెం. 14 పా 1680 పుట్టి		625.00
పత్తిగింజలు నెం.14 పా 1200 పుట్టి		215.00
బంగారం, వెండి		
బంగారం మూస తు 1 కి		141.00
బంగారం పొట్లా తు 1 కి		142.00
వెండి చిల్లర (తు 1 కి)		2.37
వెండి పొట

నర్సాపురం ఎక్స్‌రే ప్లాంటు

వాడకానికై ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి

నరసాపురం, ఆగస్టు 11— గత సంవత్సరం సుమారు 21 వేలు వెచ్చించి, నర్సాపురం తాలూకా ప్రజలు, ప్రజల వినియోగార్థం నర్సాపురం గవర్నమెంటు హాస్పటలుకు ఒక ఎక్సురేప్లాంటు బహూకరించారు

ఈ ప్లాంటును మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి గారు 12-7-1959 న ప్రారంభోత్సవం చేశారు. నాటినుంచి నేటి వరకు ఈ ప్లాంటు తుదిన పాపానపోలేదు వాడకంలో లేకపోవడం వలన తుప్పుపట్టి వుంటుందని భావించి ప్రజలు ప్రభుత్వానికీ మునిసిపాలిటీకి ఒక డార్కురూం, అనిస్థెటను, ఒక రేడియోగ్రాపరును నియమించి, ప్రజలకు వినియోగపడేటట్టు చూడవలసినదిగా విజ్ఞప్తులు పంపారు. త్వరలో ఈ విషయం మునిసిపల్ సమావేశంలో చర్చించబడనున్నదని తెలుస్తున్నది.



ఇటీవల తిరుపతి శ్రీ వెంకటేశ్వరా నాట్యకళాపరిషత్ నిర్వహించిన నాటిక-నాటక పోటీలలో "సత్తిపెళ్ళి" నాటిక ప్రదర్శించి ఉత్తమ ప్రదర్శనకు ద్వితీయ బహుమతి పొందిన విద్యా ఆనందదాయిని అసోసియేషన్ (విజయవాడ) బృందం.

ధరవరలు

విజయవాడ ధాన్యం ధరలు

విజయవాడ, ఆగస్టు 11—

	రు.	పై.
(76 కి॥ గ్రాం)	కొత్త	
ఎన్. 3. 3. ధాన్యం ,,	30-00	
అక్కుంకు ధాన్యం ,,	28-75	
బుమ్ము ధాన్యం ,,	28-75	
కిడి ధాన్యం ,,	33-00	
సరకవన్నాలు ,,	31 00	
3. 13 ధాన్యం ,,	29-00	

విజయవాడ బియ్యం ధరలు

(100 కి॥ గ్రా॥)

అక్కుంకు బియ్యం	,,	59-50
బుమ్ము బియ్యం	,,	59-50
3. 13 బియ్యం	,,	60-00
సన్నాలు బియ్యం	,,	64-00
ఎన్. 3. 3 బియ్యం	,,	64-00
నల్లబియ్యం సూకలు	,,	42-00
నల్ల తవుడు (74 కి॥ గ్రాం)		10-00 14-00

అపరాల ధరలు

(100 కి॥ గ్రాం)

పచ్చ పెసలు మాగాణివి	,,	47-50
మినుములు	,,	52-00
శనగలు	,,	44-00

వేరుశనగ ధరలు

వేరుశనగపిందె	(70 కి॥ గ్రాం)	20-25
వేరుశనగమానె	(10 కి॥ గ్రాం)	21-80
వేరుశనగపప్పు	(80 కి॥ గ్రాం)	88-00

గోతాముల ధరలు

విజయవాడ, ఆగస్టు 11—

గోతాములు 100 కి : డి. డబ్ల్యు		140-00
హార్వర్డ్ అక్టోబర్‌నుంచి డి సెంబరు		125-00
బారనంబులు 100 కి		121-00

కొబ్బరికాయ ధరలు

విజయవాడ, ఆగస్టు 11—

పాతవి వెయ్యి	222-00
కొత్తవి వెయ్యి	215-00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 11—

బంగారం పాట్లా	143.25
,, మూసా	143.00
వెండి	96.50
వెండి నూరు తులాలు	293 00
,, తులం	2-35

కలకత్తా బులియన్ మార్కెట్

కలకత్తా, ఆగస్టు 10—

వెండి రెడి	202-36
వెండి ఫార్వర్డ్	202-36
నవరన్	95 25

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, ఆగస్టు 11—

బంగారం రెడి	122 50
ఫార్వర్డ్	122-49
వెండి రెడి	202-45
ఫార్వర్డ్	203-15
నవరన్	94-25

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 11—

నవరన్	96 00
బంగారం రెడి	124 40
ఫార్వర్డు	122-55
వెండి 100 తులం	206 00
వెండి 1 తులం	2-15

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఆగస్టు 11

అమదం	170 87
వేరుశనగ	215 87
అవిసెగింజలు	88 87
ఆముదంగింజలు	95 00

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

పుట్టపర్తి, ఆగస్టు 11—

ఈనెల 9 వ తేదీన బుధవారంనాడు జరిగిన సంతలోని దరవరలు.

గంపేరా :	(1000 కి)	రు. 278-00
గటగటా	,,	రు. 238-00
చిట్లకాయ :	,,	రు. 210-00
కొబ్బరి (కంటం) 9 మట్లు		రు. 177-00

భీమవరం పంచాయతీ సమితికి ప్రారంభోత్సవం

జిల్లాకలెక్టర్ శ్రీ వై. యం. సర్దార్‌ఖాన్‌చే

("ఆంధ్రజ్యోతి" విలేకరి) భీమవరం, ఆగస్టు 11—

"దేశాభివృద్ధికి వికేంద్రీకరణ చాలా అవసరమని ప్రజలు భావించడాన్ని మనరాష్ట్రమే అమలుపరచి, అభివృద్ధి సాధించి అందరి మన్ననలను పొందుతున్నదని, ఈ పథకంలో రాజకీయాలకు తావులేదని" శాసనసభ్యులు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు భీమవరం పంచాయతీ సమితి ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ అన్నారు.

పందొమ్మిది పంచాయతీలు కలిసిన భీమవరం పంచాయతీ సమితికి జిల్లాకలెక్టర్ ఈ నెల తొమ్మిదవ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

పురప్రముఖులు, పంచాయతీ అధ్యక్షులు చాలామంది ఈ ఉత్సవంలో పాల్గొన్నారు సభకు జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ గోకరాజు రంగరాజుగారు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసర్ శ్రీ కనకాచలరావు, సమితి అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరాజుగార్లు అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ రంగరాజుగారు జాతీయపతాకాన్ని ఎగురవేశారు.

సమితి అధ్యక్షులు కలెక్టరుకు స్వాగత పత్రం సమర్పిస్తూ ఆదర్శవంతంగా రూపుదిద్దుకొంటున్న ఈ పంచాయతీ సమితికి ప్రభుత్వం పాఠశాల భవనాల గ్రాంటు, రోడ్లు మరమ్మత్తులు, పోషణక్రింద 30 వేలు యివ్వాలని, ప్యాకేజి పథకంలో సరిగా ఎరువులు సంపకం జరగడంలేదని, సరిగా సరఫరా చేయాలని కోరారు.

అనంతరం శాసనసభ్యుడు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు మాట్లాడుతూ "ఈ పంచాయతీరాజ్య పథకం సక్రమమార్గంలో నడిచి రాజకీయాలకుతావులేకుండా చేయవలసిందే"ని సమితి సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

ఈ చట్టం అమలుపర్చడంలో కొన్ని లోపాలు లేకపోలేదని, వాటిని సవరించడం అవసరమని సూచించారు.

అనంతరం శ్రీయుతులు కలిదిండి విజయ నరశింహరాజు, పెన్మెత్స వెంకట నరశింహరాజు, పోదూరి జోగయ్య మొదలగు ప్రముఖులు ప్రసంగించారు.

జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె సుబ్రహ్మణ్యేశ్వరి మాట్లాడుతూ "పంచాయతీలలో విద్యా సౌకర్యాభివృద్ధిని గురించి సభ్యులు శ్రద్ధగైకొనాలన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపిరాజుగారు ప్రసంగిస్తూ "జిల్లాలో పంచాయతీ సమితులు సాధించిన ప్రజాశక్తి అభివృద్ధికి అభివందనలు తెల్పుతూ, భీమవరం పంచాయతీ సమితివారు ప్రజాసేవనే పరమావధిగా పెట్టుకొని ఆ యా పంచాయతీలను ఈ సమితికి ఆదర్శవంతంగా చేయవలసిందని సలహా యిచ్చారు

ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ హనుమంతరావుగారు "ప్యాకేజీ పథకమును గురించి వివరించి, ప్రభుత్వోద్యోగుల సలహా, సహకారాలను వినియోగించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్ సర్దార్ ఖాన్‌గారు సమితి అధ్యక్షులను, సభ్యులను అభినందిస్తూ ఈ సమితి ఆదర్శవంతం కావాలని ఆశీర్వదించారు

శ్రీ పెన్మెత్స వెంకటలక్ష్మి తిమ్మరాజుగారి వందన సమర్పణతో సభ ముగినింది

సమితి ప్రారంభోత్సవ సందర్భంలో సుమారు మూడువేలమందికి అన్నదానం చేశారు

వీర రాఘవయ్యగారి మృతికి సంతాప సభ

విజయవాడ, ఆగస్టు 11—శ్రీ తంగిరాల వీరరాఘవయ్యగారు మరణానికి తమ సంతాపం తెల్పుతూ పశ్చిమ కృష్ణా నాగిన వరగతి ప్రభుత్వోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. చంద్రమౌళిగారి అధ్యక్షతన సమావేశమై శ్రీ రాఘవయ్యగారి గుణగణాలను ప్రశంసిస్తూ ముఖ్యంగా ఎన్. జి. ఓ. లకు చూపిన ఆదరాభిమానాలను గురించి ప్రసంగించారు.

వారి ఆత్మకు శాంతిని కోరుతూ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

కడప జిల్లాలో అస్ బెస్టాస్ ఫ్యాక్టరీ

స్థాపించే విషయంపై తుదినిర్ణయం జరగలేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 11— కడపజిల్లాలో అస్‌బెస్టాస్ ప్రొసెస్ ఫ్యాక్టరీ స్థాపించే విషయమై ఇంకా తుది నిర్ణయం జరగలేదు.

అస్‌బెస్టాస్ నిధులు ఎంతవరకు లభిస్తాయో గనుల త్రవ్వకంలో యంత్రాలు వినియోగించాలా లేదా? మొదలైన విషయాలను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది

ఒక ఫ్యాక్టరీ స్థాపించడానికి తగినంతగా అస్‌బెస్టాస్ కడప జిల్లాలో లభించదని తెలుస్తున్నది. ఈ సమాచారం లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియవచ్చింది.

వరద బాధితులకు విరాళం

కృష్ణాజిల్లా సంక్షేమనిధి కమిటీచే

బందరు, ఆగస్టు 11— కృష్ణాజిల్లా సంక్షేమనిధి కమిటి కలెక్టరు ఆఫీసులో కలెక్టరు డాక్టరు రామ్‌కే. చెరుగారి అధ్యక్షతన సమావేశమై కృష్ణాజిల్లా వరద బాధితుల సహాయార్థం సంక్షేమ నిధికుగాని చెయ్యి దూపాయల చొప్పున విరాళాన్ని మంజూరు చేస్తూ తీర్మానించారు

సంక్షేమనిధి కమిటి కార్యకలాపాల నిర్వాహణకు భవన నిర్మాణం అవశ్యకమని, దీనికి సంబంధించిన ప్లానులు వగైరాలను తయారు చేయవలసినదిగా స్థానిక సివిల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యస్. టి. జ్ఞానప్రకాశంప్రభృతులను కోరారు.

వ్యాయామ విద్యా బోధకుల వేతనాలు

హెచ్చించడాన్ని గురించి ప్రభుత్వం పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11—వివిధ తరగతులకు చెందిన వ్యాయామ విద్యా అధ్యాపకుల వేతనపు స్కేలును హెచ్చించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మొన్న అసెంబ్లీలో శ్రీ ఎస్. వేమయ్య ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు తెలిపారు.

ఉపాధ్యాయుల బిడ్డలకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పించినదని కూడా విద్యామంత్రి చెప్పారు.

ఈ పథకంకింద ఆంధ్రప్రదేశ్‌లో నూటికి 60 వంతులపైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు 42 స్కాలర్‌షిప్‌లు కేటాయించబడిన దన్నారు.

శ్రీ నావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిస్తూ, హైదరాబాద్‌లోని మెహదీపట్నం బాయిస్ బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల నిర్వహణను గురించి వచ్చిన దరఖాస్తులను విద్యాశాఖ డైరెక్టర్ పరిశీలిస్తున్నారన్నారు.

పంచాయతీ రాజ్యానికి ఎవాల్యుఏషన్ కమిటీని నియమించాలన్న ప్రతిపాదనను శ్రీ బల్వంతరాయ్ మెహతా సూచనపై జనరల్ ఎన్నికలు అయ్యేవరకు నాయిదా వేసినట్టు ప్రణాళిక శాఖామంత్రి శ్రీ రంగారెడ్డి శ్రీ వి. విశ్వేశ్వరరావుకు తెలిపారు. ఈ కమిటీలో ఇద్దరు లెజిస్లేటర్లు, ఒక పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్‌తో సహా మొత్తం నలుగురు అనధికారులను నియమించాలని సంకల్పించబడిన దన్నారు.

పనివారి నష్టపరిహార చట్టాన్ని సవరించాలన్న ప్రతిపాదనలు కేంద్రం పరిశీలనలో వున్నవని శ్రీ ఎస్. కాశిరెడ్డికి కార్మికమంత్రి తెలియచేశారు.

ఈ చట్టంకింద యజమానుల విరాళాన్ని నూటికి యాభై వంతులు హెచ్చించవచ్చునని, పిల్లల వయోపరిమితిని 18 సంవత్సరాలకు పెంచవచ్చునని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సూచించినట్టు ఆయన చెప్పారు.

ఆర్. టి. సి డివిజనల్ కంట్రోలర్‌కు వీడ్కోలు

ఏలూరు, ఆగస్టు 11—పశ్చిమ గోదావరి జిల్లా ఆర్. టి సి డివిజనల్ కంట్రోలర్ శ్రీ వై. ఎస్. ఆర్ దాసు టాన్సఫర్ అయిన సందర్భంలో 5 వ తేదీ ఆర్. టి. సి స్టాఫ్ కెనేటిందుజేసి వీడ్కోలు యిచ్చింది.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, ఆగస్టు 11—

రెవిన్యూ సెక్రటేరియట్ సూపరింటెండెంటు శ్రీ అల్లా నిచ్చయ్యను కావలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా తాత్కాలికంగా నియమించారు.

మహబూబ్‌నగర్‌జిల్లా వరిష్ఠ కార్యదర్శి శ్రీ ఏ రాజగోపాలరావును హైదరాబాద్ రెవిన్యూబోర్డు సహాయ కార్యదర్శిగా నియమించారు

చిత్తూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ కె నారాయణప్పను కందుకూర్ పామిన్ రోడ్సు ప్రత్యేక డిప్యూటీ కలెక్టరుగా నియమించారు.

కావలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ డి. జగదీశన్‌ను విశాఖపట్నం రైల్వే లైన్సు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు.

జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జయమణి దాలీడ్‌ను నరసరావుపేట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు.

కాకినాడ కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ కె. దామోదరరెడ్డిని నూజివీడు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు.

కర్నూలు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ సి. మహమ్మద్ ఖాసిమ కాకినాడ కలెక్టరు పర్సనల్ అసిస్టెంటుగా నియమించారు

రెవిన్యూ బోర్డులో సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ యస్ సుదర్శనరావును కడప కలెక్టరు పర్సనల్ అసిస్టెంటుగా నియమించారు.

లోనగిరి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ వి. వెంకటరావును మచిలీపట్నం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు.

మెదక్‌జిల్లా కలెక్టరు పర్సనల్ అసిస్టెంటుగా పనిచేస్తున్న శ్రీ హనుర్దాన్ అహమ్మద్‌ను రెవిన్యూబోర్డు సహాయ కార్యదర్శికా నియమించారు

నల్లగొండ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఆర్ గోవిందరావును పెద్దపల్లి ఆర్ డి ఓ. గా బదిలీ చేశారు.

డిప్యూటి కలెక్టరు శ్రీ బి. కన్నయ్యను శలవునుంచి వచ్చినతరువాత అనంతపురం మధ్య పెన్నార్ రెగ్యులేటరు పథకం స్పెషల్ డిప్యూటీ కలక్టరు 1 గా నియమించారు.

హైదరాబాద్ స్టాక్ వెరిఫికేషన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న శ్రీ యస్ ఆర్. నాయుడును మెదక్‌జిల్లా కలక్టరు పర్సనల్ అసిస్టెంటుగా బదిలీ చేశారు.

శ్రీకాకుళంజిల్లాలో గ్రామ మునసబుల సస్పెన్షన్

అసెంబ్లీలో వాయిదా తీర్మానం త్రోసివేత

హైదరాబాద్, ఆగస్టు 11—శ్రీకాకుళం జిల్లాలోని పార్వతీపురం సబ్ డివిజన్‌లో మూడువందల మంది గ్రామ మునసబులను ఒక్కుమ్మడిగా సస్పెండు చేసిన విషయాన్ని గురించి చర్చించాలని నిన్న అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. ఎస్. అప్పారావు ఒక వాయిదా తీర్మానం ప్రతిపాదించారు.

భూమిశిస్తు బాకీలు, తక్కావీ ఋణాలను వసూలు చేయలేకపోయినందుకు వీరిని సస్పెండు చేశారని, ఇది చాలా తీవ్ర విషయమని, వారిని వెంటనే తిరిగి ఉద్యోగాలలో నియమించాలని ఆయన కోరారు.

దీనిపై ఉపముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి మాట్లాడుతూ ఈ మునసబులను సస్పెండు చేసిన విషయం ప్రభుత్వానికి తెలియదని అన్నారు.

కేవలం భూమిశిస్తు, తక్కావీ ఋణాలను వసూలు చేయనందుకే వారిని సస్పెండు చేయడం జరిగిందంటే చాలా ఆశ్చర్యంగా వున్నదని, అదే నిజమైతే స్థానికాధికారుల చర్య అనుచితమేనని ఉపముఖ్యమంత్రి అన్నారు.

ఈ సందర్భంలో అక్కడి మునసబుల నుంచి ప్రభుత్వానికి ఎలాంటి విజ్ఞప్తి చేరలేదని ఆయన పేర్కొన్నారు.

ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే సంపవలసిందిగా తాను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు టెలిగ్రాము పంపానని ఆయన వెల్లడించారు.

అంతట వాయిదా తీర్మానాన్ని స్పీకర్ త్రోసిపుచ్చారు.

నంద్యాల బి. డి. ఓ. బదిలీ

సమితిచే వీడ్కోలు విందు

నంద్యాల, ఆగస్టు 11— స్థానిక బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరు శ్రీ పుల్లారెడ్డిగారు బదిలీ అయిన సందర్భంలో స్థానిక పంచాయతీ సమితి సభ్యులు వీడ్కోలు ఇచ్చారు.

ఈ సందర్భంలో అల్పాహార విందు జరిగింది. అనంతరం శ్రీ పుల్లారెడ్డిగారిని గురించి ప్రశంసిస్తూ పలువురు మాట్లాడారు. బి. డి. ఓ. తమ కృతజ్ఞతను తెల్పారు.

తెలంగాణాలో కల్లుగీత సహకార సంఘాలు

అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11—కల్లుగీత పనివారల సహకార సంఘాలకు ఇంతకు పూర్వం మొత్తం 763 షాపులను కౌలు కిచ్చారని, వాటికి అదనంగా 500 దుకాణాలను కౌలు కివ్వవలసిందిగా ప్రభుత్వం ఇప్పుడు ఉత్తరువులను జారీ చేసిందని లఘు పరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నిన్న అసెంబ్లీలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గోపు లచ్చన్న ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధాన మిస్తూ తెలియజేశారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం సిఫారసుల ననుసరించి ప్రభుత్వం ఈ చర్యను తీసికొన్నదని ఆయన అన్నారు

శ్రీ బి. వి. కుమరయ్య నిరాహారదీక్ష ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన చెప్పారు ఆయన విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి తెలిపారు.

ప్రారంభంలో శ్రీ లచ్చన్న మాట్లాడుతూ, సహకార సంఘాలకు కల్లు దుకాణాలను కౌలు కిచ్చే ప్రభుత్వ ఉత్తరువును అమలుపరచడం లేదని అన్నారు.

వచ్చే పది సంవత్సరాలలో దేశంలోని ప్రతివ్యక్తి అభివృద్ధికి సమానావకాశాలు కల్పించడమే కాంగ్రెసులక్ష్యమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఈనెల 9 వ తేదీన ఎర్నాకులంలో తెలియచేశారు.

(7 వ కాలం తరువాయి)

కొల్లా తాయారమ్మ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్కరాజు ముక్తేశ్వరరావుగార్లు కూడా ప్రసంగించారు.

ఈ పాఠశాల భవనంపై అంతస్తు వేయడానికి దాత శ్రీ కోగంటి శివయ్య వాగ్దానం చేసినట్టు శ్రీ రావి హైమారావు ప్రకటించారు.

వెంచి మేజస్ట్రేటు శ్రీ రెడ్డి బత్తుం రామిరెడ్డి బాలబాలికల తరపున, వారికి కలుగజేసిన విద్యా సౌకర్యాలకు పురపాలక సంఘంవారికి, వార్డు పెద్దలకు అభినందనలు తెలిపారు.

శ్రీ అమ్మయ్య వందన సమర్పణతో సభ ముగినింది.

ప్రథమంలో అతిథులకు అల్పాహార విందు జరిగింది.

తెనాలి మూడవ వార్డు కొత్త పాఠశాల

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారిచే ప్రారంభోత్సవం

తెనాలి, ఆగస్టు 11—తెనాలి పురపాలక సంఘ చైర్మన్యంలో మూడవ వార్డులో ఏర్పరచిన మాధ్యమిక పాఠశాలకు జూలై 28వ తేదీ సాయంకాలం ప్రారంభోత్సవం జరుపుతూ, పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు నిర్బంధ విద్యావిధానాన్ని గురించి మాట్లాడుతూ నిర్బంధ ప్రధానమైన పాత్ర వహించవలసి ఉన్నదని అన్నారు

మాధ్యమిక పాఠశాలను ఈ వార్డులో నెలకొల్పడంలో శ్రీ కోగంటి శివయ్య తదితరుల కృషిని ప్రశంసించారు.

ఏడవ వార్డులోకూడ ఒక మాధ్యమిక పాఠశాలను నెలకొల్పడానికి ప్రభుత్వం అనుమతి యిచ్చిందని ఆ పాఠశాలను వచ్చే సంవత్సరంలో ప్రారంభించి ఉన్నతవిద్యను ఆ వార్డు విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకురాగలమని చెప్పారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన వార్డు సంఘసభ్యులు శ్రీ రావి అమ్మయ్య ఈ పాఠశాల విషయంలో రాజకీయ విరక్షణలు అడ్డురాకుండా ఒకే అభిప్రాయంతో పాఠశాల అభివృద్ధికి కృషి జరగడం సంతోషించవలసిన విషయమన్నారు.

ప్రథమంలో పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ తవ్వా శ్రీరాములు జాతీయ జండా ప్రతిష్ఠాపన చేశారు.

పురపాలక సంఘ సభ్యులు సూర్యదేవర లక్ష్మీ నారాయణ, శ్రీ రావిపాటి అంజనేయులు శ్రీ రావిపాటి సత్యనారాయణ, శ్రద్ధానంద హరిజన్ కాలని కార్యదర్శిని శ్రీమతి

(మిగతా 6 వ కాలంలో)

"పెన్షన్ కమిషన్ ఏర్పాటు చేయాలి"

తూర్పు గోదావరి రిటైర్డ్ ఉద్యోగుల తీర్మానం

కాకినాడ, ఆగస్టు 11—తూర్పు గోదావరి జిల్లా రిటైర్డు ఉద్యోగుల సంఘ వార్షికసమావేశం ఈ నెల 9 వ తేదీన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ కమిషన్ చైర్మన్ (రిటైర్డ్) ప్రస్తుత సంఘాధ్యక్షులు శ్రీ ఏ విశేకాన దమూర్తి (బి. ఎ. ఎల్) సమావేశానికి అధ్యక్షత వహించారు. సంఘ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి:

న్యూఢిల్లీలో గల "సర్వీస్ పెన్షనర్స్ సమాజ్" నుంచి రాజ్యాంగ తీరుకనుగుణంగా ఇ ప్రసిడెంటును కోరారు

సెంట్రల్ అసోసియేషన్ ఆఫ్ సివిల్ పెన్షనర్స్"నుంచి ఒక ప్రతినిధిని రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడుగా నియమించవలసినదని ఆంధ్రప్రదేశ్ గవర్నరును కోరారు.

"భారత పెన్షనర్స్ సమాజ్"వారు సింధను తీసుకుంటున్న ఉద్యోగుల ఇబ్బందులను క్లుప్తంగా వివరించి విడుదల చేసిన ప్రకటనను పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఒక పెన్షన్ కమిషనును ఏర్పాటు చేయాలని కోరారు.

ఎన్. జి ఓ లు, ఇతర ఉద్యోగులు ప్రస్తుతం అనుభవిస్తులలో పొందుతున్న సౌకర్యాలనే తమకు కూడా కలుగజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మద్రాసు రాష్ట్రంలో పంచాయతీ వరిపాలనకు చెందిన ప్రతినిధుల సమావేశం ఆగస్టు 21 వ తేదీన మద్రాసులో జరగనుందని మద్రాసు ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి తెలియచేశారు.

కృష్ణా జిల్లా పరిషద్ టెండరు నోటీసు

ఈ దిగువ సదరహరించిన పనులకు సీల్డు టెండర్లు 1-9-1961 తేదీ మధ్యాహ్నం రెండు గంటలవరకు తీసుకొనబడును. వెంటనే హాజరయిన టెండరుదారుల సమక్షములో టెండర్లు జిల్లాపరిషద్ ఎక్సిక్యూటివ్ యింజనీయరారిచే తెరవబడును. టెండరు పెట్టదలచినవారు 30-8-61 తేదీ లోపల టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు పంపవలయును. ముందుగా టెండరు షెడ్యూలుకొరకు దరఖాస్తు చేయనివారికి టెండరు షెడ్యూళ్ళు అమ్మబడవు.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా విలువ	బయానా డిపాజిట్	పని పూర్తి కాలము	టెండరు షెడ్యూలు అరీదు (వేల్పు టాక్సుతోసహా)
		రు.	రు.		రు. న. పై.
1.	యార్లగడ్డనుండి పురిటిగడ్డ రోడ్డు పైన కంకర వేయుటకు.	20,000/-	1000/-	1½ నెలలు	5-10
2.	"గాల్వేపల్లి, అడ్డాడ, గుడ్లవల్లేరు" రోడ్డులో మైలు 4/2 నుండి 4/7 వరకు కంకర వేయుటయు, మరియు మైలు 4/0 లో కల్వర్టు మెటును కట్టుట	25,500/-	1275/-	11 నెలలు	10-20
3	"జిల్లెపరం - దోకిపర్రు రోడ్డు" లో మైలు 0/3 నుండి 1/0 వరకు కంకర వేయుటయును, మరియు పనుమర్రు గ్రామములో పైపు కల్వర్టును కట్టుటయు.	25,000/-	1250/-	11 నెలలు	10-20
4.	"షోలావూరు, హైదరాబాదు - విజయవాడ రోడ్డు" నుండి రాయన్నపాడు వరకు కంకరు వేయుట.	16,800/-	880/-	8 నెలలు	5-10
5.	ఉయ్యూరు నాన్‌బ్లాకులో "మంటాడ-చోరగుడి రోడ్డు"పైన మైలు 1/6 లో ఆర్. సి. సి. స్లేబు కల్వర్టును కట్టుట.	12,000/-	600/-	8 నెలలు	5-10
6.	ఉయ్యూరు నాన్‌బ్లాకులో ఆలినేకిపాలెం వద్ద కన్యకల మడుగుపైన వంతెనను కట్టుట.	33,000/-	1650/-	8 నెలలు	10-20
7.	తోట్లవల్లూరు నాన్‌బ్లాకు పరియాలో "గొడవర్రు, రొయ్యూరు రోడ్డు"పైన మైలు 2/7 నుండి రొయ్యూరు గ్రామము వరకు కంకరు వేయుట	26,500/-	1325/-	8 నెలలు	10-20
8.	కలపపాముల గ్రామములో యున్న జిల్లాపరిషద్ హైస్కూలు యొక్క అర్జంటు రిపేర్సునకు.	20,000/-	1000/-	11 నెలలు	5-10
9.	"మంటాడ-చోరగుడి రోడ్డు"యొక్క 1961-62 యొక్క మైన్‌టెనెన్సునకు.	15,000/-	750/-	8 నెలలు	5-10
10.	కేతనకొండ నుండి కోటికలపూడివరకు మట్టిరోడ్డు వేయుటయు, మరియు అదే రోడ్డు పైన ఒక కల్వర్టును కట్టుట	12,000/-	600/-	8 నెలలు	5-10
11.	హనుమంతపురమునుండి ముళ్ళపూడి వరకు మట్టిరోడ్డు వేయుట	14,000/-	700/-	8 నెలలు	5-10
12.	"కంకిపాడు - గుడివాడ రోడ్డు" నుండి దింటకుర్రు వరకు కంకరు వేయుట.	13,500/-	675/-	8 నెలలు	5-10
13.	కటివర్రు నుండి గుడివాడ వరకు మట్టి రోడ్డువేయుట.	20,000/-	1000/-	8 నెలలు	5-10
14.	"గొల్వేపల్లి, అడ్డాడ, గుడ్లవల్లేరు రోడ్డు"పైన కల్వర్టును కట్టుట.	4 × 8000/-	32,000/-	1600/-	8 నెలలు 10-20
15.	భీమనది డ్రైనుపైన చాకలిపాలెం వద్ద వెలూరు, నిడుమోలు, కపుకవరం రోడ్డు నుండి అగ్నివర్రివరకు వెళ్ళు రోడ్డు క్రాసింగువద్ద ఒక వంతెనను కట్టుట.	16 000/-	800/-	8 నెలలు	5-10
16	కనకవల్లి డ్రైనుపైన ఉయ్యూరు పెనమకుర్రు రోడ్డుపైన వంతెనను మరల కట్టుట.	13,000/-	650/-	8 నెలలు	5-10

(సం) సి. వి. వరుడు.
ఎగ్జిక్యూటివ్ యింజనీరు,
కృష్ణా జిల్లా, చిలకలపూడి, 9-8-'61

ఆకాశవాణి

ఆదివారం, ఆగస్టు 13

విజయవాడ

(శక 1883 శ్రావణ 22)

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని : శ్రీ వేంకటేశ్వర గద్యం, పురుషసూక్తం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 అమరవాణి : (సంస్కృత కార్యక్రమం), ప్

దేశంలో ఒకేరకం బ్యాంకింగ్ వ్యవస్థ

బ్యాంకర్లకు ఇష్టంలేకున్నా, తప్పనిసరి అని రిజర్వుబ్యాంకి గవర్నర్ సూచన

బొంబాయి, ఆగస్టు 11—

ప్రస్తుతం దేశంలోవున్న నాలుగురకాల బ్యాంకులస్థానే ఒకే తరహా బ్యాంకింగ్ వ్యవస్థను నెలకొల్పాలని రిజర్వుబ్యాంకి గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ నిన్న ఇక్కడ సూచించారు.

ఇండియా బ్యాంకర్ల సంస్థ 34 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ షెడ్యూల్డ్ లైసెన్స్‌డ్ : షెడ్యూల్డ్ అన్‌లైసెన్స్‌డ్, నాన్-షెడ్యూల్డ్ లైసెన్స్‌డ్, నాన్-షెడ్యూల్డ్ అన్‌లైసెన్స్‌డు బ్యాంకులస్థానే ఒకేవిధమైన బ్యాంకిని స్థాపించాలని ఆయన చెప్పారు. ఆ సంస్థకు శ్రీ అయ్యంగార్ అధ్యక్షుడు.

అనగాహన, దృఢవైఖరితో కృషిచేస్తే బ్యాంకింగ్ వ్యవస్థను స్వల్పకాలంలో అంటే రెండు సంవత్సరాలలో పునర్వ్యవస్థీకరించవచ్చునని ఆయన అన్నారు.

ఈ కొత్తబ్యాంకింగ్ వ్యవస్థలో డిపాజిట్ల భీమాను ప్రవేశ పెట్టాలని ఆయన అన్నారు. చిన్న డిపాజిటర్ల రక్షణకు డిపాజిట్ల భీమాకు త్వరలో భీమా పథకాన్ని కానవం చేయబోతున్నారని తెలుసుకొనడానికి తాను చాలా హర్షిస్తున్నానని శ్రీ అయ్యంగార్ తెలిపారు.

బ్యాంకులు సమాజానికి రబ్బు పేకరించడం, ప్రజలకు ఋణాలివ్వడమేకాక వాణిజ్య పారిశ్రామిక రంగంలో అనేక విధాలుగా తోడ్పడుతున్నదని ఆయన అభిప్రాయించారు.

పాత్రై సెంట్రల్ బ్యాంకిని స్వాధీనపరచుకొనడానికి ఎందుకు చర్యలు తీసుకొనలేదని చాలామంది విమర్శిస్తున్నారని చెబుతూ ఈ బ్యాంకిని గురించి తనకు కొన్ని సందేహాలు వున్నాయని, ఆయన అన్నారు. ఈ విమర్శల దృష్ట్యా బలహీనంగా వున్న బ్యాంకులను స్వాధీనపరచుకొనడం ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థను బలీయం చేయడానికి చర్యలు తీసుకోవలసిన శ్రీ అయ్యంగార్ తెలియజేశారు.

రిజర్వు బ్యాంకి సలహాలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం 35 బ్యాంకుల విషయంలో చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు. వీటిలో తొమ్మిది బ్యాంకులుమారటోరియం కోరాయని. పది బ్యాంకుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుందని, 18 బ్యాంకులు ఆదర్శప్రమాణాలలో నిలబడడానికి అవకాశాలు లేవనాశ్రీ అయ్యంగార్ వివరించారు. ఈ 16 బ్యాంకులలో 14 బ్యాంకులు ఇప్పటికే ఇతర బ్యాంకులతో విలీనమై పోయాయని. ఒక బ్యాంకిని మూసివేయవలసిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన చెప్పారు.

ఈ 35 బ్యాంకులలో డిపాజిట్ల మొత్తం 19 కోట్ల రూపాయలని, ఈ మొత్తం 1960 ఆగస్టు నాటికి దేశంలో వున్న రైపెన్నులేని బ్యాంకుల మొత్తం డిపాజిట్లలో నూటికి 18 వంతులని ఆయన విశదీకరించారు.

షెడ్యూల్డ్ బ్యాంకులలో డిపాజిట్లు వి. ఎల్. 480 నిధిగాక గడచిన అయిదు సంవత్సరాలలో రు 1047 కోట్లనుంచి 1566 కోట్లకు పెరిగిందని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది మొదటి ఆరు మాసాలలో ఈ డిపాజిట్లు ఇంకా పెరుగుదలను నూచిస్తున్నాయని ఆయన అన్నారు.

1956 మొదటి ఆరు మాసాలలో డిపాజిట్లు రు 50 కోట్లు పెరుగగా, ఈ ఏడాది మొదటి ఆరు మాసాలలో 98 కోట్ల రూపాయలు పెరిగాయని ఆయన అన్నారు.

వ్యాపార బ్యాంకులకు ఇచ్చే ఋణాలపై వడ్డీని నూటికి నాలుగు నుంచి ఆరుపంతులకు పెంచాలని రిజర్వుబ్యాంకి ఉత్తర్వులు జారీ చేసిన విషయం వాస్తవం కాదని ఆయన ఖండించారు.

గడచిన వ్యాపార తరుణంలో వ్యాపార బ్యాంకులకు రిజర్వుబ్యాంకు 138 కోట్ల రూపాయలు ఇచ్చిందని. అంతకుముందు సంవత్సరం రు 54 కోట్లు మాత్రమే కేటాయించిందని, ఈ మొత్తాన్ని నూటికి నాలుగు వంతుల వడ్డీపైనే ఇచ్చిందని శ్రీ అయ్యంగార్ తెలియచేశారు.

మార్కెట్ పథకంక్రింద ఒక వారంలో బ్యాంకులు 46 కోట్ల రూపాయల ఋణాన్ని పొందాయని ఆయన చెప్పారు

ఋణాలని పెంచడానికి బ్యాంకులు ఇంకా ఎక్కువ డిపాజిట్లు సంపాదించాలని రిజర్వు బ్యాంకి గవర్నర్ చెప్పారు.

బ్యాంకులు ఎక్కువ ఋణాలను ఇచ్చే నీతికి రాకూడదని శ్రీ అయ్యంగార్ కోరారు. జపాన్ పరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకొనకుండా జపాన్ పద్ధతిని అనుసరించడం ప్రమాదకరమని శ్రీ అయ్యంగార్ హెచ్చరించారు.

రిజర్వుబ్యాంకి గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ తిరిగి భారత బ్యాంకర్ల సంస్థ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. ఈ సంస్థలో బ్యాంకింగ్ పరిశ్రమతో సంబంధంవున్న రెండువేలమందికి సభ్యత్వం వుంది

ఈ వార్షిక సమావేశంలో ఈ క్రింది ఏడుగురను కౌన్సిల్‌కు ఎన్నుకొన్నారు

శ్రీయుతులు ఎం. వి. రంగనాథరి, సి. హెచ్. భాభా, సి. సి. భట్టాచార్య, ఐ. జి. థామ్సన్, టి. డి. కన్సారా, ఎల్. ఎం. రక్షి, బి. కె. దత్.

ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియాలలో పర్యటిస్తున్న ఒక జపాను వాణిజ్య ప్రతినిధి వర్గం ఆగస్టు 10 వ తేదీన కొలంబో చేరుకున్నది.

తృతీయ ప్రణాళిక లక్ష్యం

సాంఘిక, ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయడమేనని శ్రీ సతీష్ చంద్ర వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11— దేశ సాంఘిక ఆర్థిక వ్యవస్థను పటిష్ఠంచేయడమే తృతీయ ప్రణాళికలోని సాంఘిక కార్యక్రమాల లక్ష్యమని వాణిజ్య, పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ సతీష్ చంద్ర నిన్న ఇక్కడ చెప్పారు.

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుంచి శ్రీ సతీష్ చంద్ర మాట్లాడుతూ, విలాస వస్తువుల వినియోగాన్ని తగ్గించవేసి, నిత్యావసర వస్తువులను అందరికి లభింపచేయడమే తృతీయ ప్రణాళిక లక్ష్యమని చెప్పారు.

హంగరీ ప్రధాని ఢిల్లీ సందర్శన

ఆగస్టు 24వ తేదీన

న్యూఢిల్లీ, ఆగస్టు 11—హంగరీ ప్రధాన మంత్రి డాక్టరు ఫెరెంక్ ముస్నిచ్ ఢిల్లీలో మూడురోజుల పర్యటనకై ఆగస్టు మూడవ వారంలో ఇక్కడకు రానున్నారు.

డాక్టరు ముస్నిచ్ దంపతులు, మరి 17 మంది అనుచరులతో కలసి 24వ తేదీన ఢిల్లీ వస్తారు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పాలం విమానాశ్రయంవద్ద ఆయనకు స్వాగతమిచ్చి ఆ రోజున వారి గౌరవార్థం విందు ఏర్పాటు చేస్తారు. ఆదేరోజున హంగరీ ప్రధాన మంత్రికి పౌరసన్మానం జరుగుతుంది. ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 25వ తేదీన వారికి ఒక విందు నేర్పాటుచేస్తారు.

ఇండొనీసియా నుంచి బయలుదేరివస్తున్న డాక్టరు ముస్నిచ్ ఆయన అనుచరులు ఆగస్టు 27వ తేదీ ఉదయం ఢిల్లీనుంచి బయలుదేరి హంగరీ చేరతారు.

భూమి గరిష్ఠ పరిమితి 20 ఎకరాలు

ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయం

భువనేశ్వర్, ఆగస్టు 11—ఒరిస్సా ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌తో చర్చించిన మీదట భూమి గరిష్ఠ పరిమితిని 20 ఎకరాలుగా నిర్ణయించడానికి నిశ్చయించినట్టు రాష్ట్ర రెవెన్యూ మంత్రి మొన్న పత్రికలవారితో అన్నారు.

మిగిలిన భూమిని ప్రభుత్వం తీసుకొని పరుపక్రమంలో పంచిగలదని ఆయన అన్నారు.

ఈ భూమి గరిష్ఠ పరిమితి బిల్లు దేవాదాయ, మతాదాయ ఆస్తులకు చెందదని కూడా ఆయన వెల్లడించారు.

ఆల్వే రోటరీక్లబ్‌వారు ప్రచురించిన పండిట్ పంత్ స్మారక సంచికను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 9 వ తేదీన ఆవిష్కరించారు.

"సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరితే మన ఎగుమతులకు హానికరం"

ఈ విషయం లండన్‌కు తాము తెలిపినట్టు లోకసభలో ఆర్థికమంత్రి మురార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరిక ఇండియా ఎగుమతి వాణిజ్యానికి ఆటంకం కాగలదని ఈ విషయాన్ని బ్రిటన్‌కు తెలియచేశామని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి నేడు లోకసభలో వెల్లడించారు. బ్రిటన్ ఏ షరతులపై దానిలో చేరనున్నదో, సమష్టి మార్కెట్ విధించే సుంకాలు, దాని వాణిజ్య విధానాలు ఏ విధంగా వుంటాయో తెలుసుకొనకుండా బ్రిటన్ చేరికవల్ల ఉత్పన్నమయ్యే ఫలితాలను సరిగా చెప్పజాలమని ఆర్థికమంత్రి అన్నారు.

యూరపియన్ ఆర్థిక వ్యవస్థలో చేరడానికి సంప్రదింపులు సాగించడానికి బ్రిటన్ తీసుకొన్న నిర్ణయంపైన, దీనివల్ల ఇండియా వాణిజ్యంలో ఏర్పడే ఫలితాలపైన శ్రీ దేశాయి నేడొక ప్రకటన చేశారు.

బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరడంవల్ల తన ఎగుమతులలో ఏర్పడు ఆటంకాలను గురించి ఇండియా బ్రిటన్‌కు తెలియచేసిందని, సంప్రదింపుల సమాచారాన్ని ఇండియాకు, ఇతర కామన్‌వెల్త్ దేశాలకు తాను అందిస్తూ వుండగలవని బ్రిటన్ తెలియచేసిందని ఆర్థిక మంత్రి తెలియచేశారు.

బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరడంతో బ్రిటిష్ మార్కెట్‌లోగల మన ప్రత్యేక సదుపాయాలన్నీ అదృశ్యమైపోతాయి. మన దేశంలో ఉత్పత్తి అయిన సరుకులకు దిగుమతి సుంకాలు చెల్లించవలసి వస్తుంది. కామన్ మార్కెట్‌లోని సభ్య దేశాలనుంచి దిగుమతి అయ్యే అదే సరుకులకు దిగుమతి సుంకం వుండదు దీనివల్ల మన ఎగుమతులలో ప్రతిబంధకాలు ఏర్పడతాయి" అంటూ శ్రీ దేశాయి వివరించారు.

ఇండియా, బ్రిటన్‌ల మధ్యనున్న వాణిజ్య సదుపాయాలు ఈ విధంగా అంతంకావడం ఇండియాకి ఎంతో బాధాకరమైన విషయమని ఆయన అన్నారు.

అయినా సమష్టి మార్కెట్‌లో దిగుమతుల విషయంలో కొన్ని ప్రత్యేక సదుపాయ లున్నయెడల ఇండియాకి అది కొంతవరకూ సమ్మతం కాగలదని, ఈ ప్రత్యేక సదుపాయాలను ఒక్కసారిగా కాక క్రమక్రమంగా తగ్గించడం కొంత లాభదాయకంగా వుండవచ్చునని శ్రీ దేశాయి అన్నారు.

ఇండియా ఎగుమతులకు, ముఖ్యంగా తాళి ఎగుమతులకు నష్టం కలుగకుండా వుండడం చాలా అవసరమని ఆర్థికమంత్రి అన్నారు. ఈ మధ్య మనదేశం వచ్చిన బ్రిటన్ ప్రతినిధివర్గం ఈ విషయంలో ఇండియాతో పూర్తిగా ఏకీభవించిందని శ్రీ దేశాయి వెల్లడించారు.

బ్రిటిష్ మార్కెట్‌లో ఇండియాకి వున్న ప్రత్యేక సదుపాయాలు లేకుండా పోవడమనేది, తాను ఉత్పత్తిచేస్తున్న వస్తువుల విడుదలలో వచ్చే పోటీకి ఎదుర్కొనడంలో ఇది ఒక సవాల్ వంటిదిగా భావిస్తూ, దీన్ని తనే వర్తుబాటుచేసుకొనగలిగేట్లు ఏర్పాట్లు చేసుకొనాలని ఇండియా భావించగలదని ఆయన వెల్లడిచేశారు.

కాని ఈ పోటీకి అన్ని దేశాలకు షరతులు ఒకేవిధంగా వుండాలి. ఇండియా ఎగుమతులకు అకారణమైన ఆటంకాలను కల్పించకూడదు అని ఆర్థికమంత్రి అన్నారు.

జి. ఎ. టి. టి. నిబంధనల ప్రకారం బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరినయెడల సమష్టి సుంకాలను తిరిగి సరి చేయవలసి వుంటుందని శ్రీ దేశాయ్ అన్నారు.

సాధారణంగా సమష్టి మార్కెట్‌ను కాలుతక్కువగా వుండచ్చునని ఇండియా ఆసక్తిచూపే కొన్ని బ్రిటన్ దిగుమతులపై సుంకాలు పుంజుకొనవచ్చున శ్రీ దేశాయి అన్నారు.

ఇండియా ఎగుమతులపై విధించే నిబంధనలు సడలింపబడవచ్చునని కూడా ఆయన వెల్లడించారు.

సమష్టి మార్కెట్ దేశాలు విధించే నిబంధనలు జి. ఎ. టి. టి నిబంధనలకు విరుద్ధంగా వుంటాయని ఆర్థిక మంత్రి అన్నారు.

ఇండియా ఆర్థికంగాఅభివృద్ధి కావడానికి, తమ సహాయంపై ఆధారపడడం తగ్గిపోవడానికి, ఇండియాతో తమ వాణిజ్యాన్ని పెంపొందించాలనే అభిప్రాయం సమష్టి మార్కెట్ దేశాలలో ఏర్పడేటట్టు ఇండియా కృషిచేయగలదనికూడా ఆర్థిక మంత్రి తెలియచేశారు.

సమష్టి మార్కెట్ సమస్య

ఆక్రాలో కామన్వెల్తు ఆర్థిక మంత్రులు చర్చిస్తారట

న్యూఢిల్లీ, ఆగస్టు 11— యూరపియన్ సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరే విషయమై, వచ్చే నెలలో ఆక్రా (ఘనా) లో జరగనున్న కామన్వెల్తు ఆర్థికమంత్రుల సమావేశంలో చర్చ జరుగవచ్చునని ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి నిన్న లోకసభలో చెప్పారు.

ఈ విషయంమీద 11 వ తేదీన ఒకసమగ్ర ప్రకటన చేయనున్నానని ఆయన తెలిపారు.

సమష్టి మార్కెట్ సమస్యపై నిన్న ప్రశ్నోత్తరాల సమయంలో వలువురు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. చర్చలో ప్రధానమంత్రి నెహ్రూ తోడ్పాటు చేసుకుని ఈ విషయంలో ఇండియాకు కొన్ని నిర్దిష్ట భావాలున్నాయని, వీటిని బ్రిటిష్ ప్రభుత్వానికి గట్టిగా తెలియజేశామని అన్నారు.

బ్రిటన్ నిర్ణయంవల్ల ఇండియా కొంతవరకు దెబ్బతగులుతుందో, బ్రిటన్ ఇతర దేశాలతో జరిపే చర్చల ఫలితం తెలిసేవరకు చెప్పలేనని, అయితే కొంతవరకు మనకు తగలవచ్చునిచెప్పగలనని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇండియానుంచి చాలారకాల సరుకు బ్రిటన్‌కు వన్నులులేకుండా ఎగుమతి అవుతున్నదని, ఇప్పుడు బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరితే పరిస్థితి తలకిందులవుతుందని, ఎంతమేరకు సుంకాలు పడగలవో ఇప్పుడేమీ చెప్పలేమని వాణిజ్యశాఖలో మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో అన్నారు.

కామన్ మార్కెట్‌లో ప్రవేశానికి బ్రిటన్ సన్నాహం

లండన్, ఆగస్టు 11— యూరోపియన్ కామన్ మార్కెట్ మంత్రిమండలి అధ్యక్షుని పేర బ్రిటిష్ ప్రభుత్వం నిన్న నొక్కి లేఖ పంపుతూ, 237 వ నిబంధన షరతులు క్రింద రోమ్ సంధిలో చేరే దృష్టితో రాయబారాలు ప్రారంభించాలనే వాంఛను అధికార పూర్వకంగా వ్యక్తం చేసిందని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

ఈ విజ్ఞాపన పత్రంపై బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ సంతకం చేశారు.

లోకసభ హక్కుల ఉల్లంఘన

'బ్లిట్జ్' సంపాదకునిపై చర్యకు సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 11— బొంబాయి నుంచి వెలువడే "బ్లిట్జ్" వారపత్రిక సంపాదకుడు, ఆ పత్రిక న్యూఢిల్లీ విలేకరి లోకసభ హక్కులను అతిక్రమించారని లోకసభ హక్కుల కమిటీ నేడు వివరించింది.

హక్కుల కమిటీ సభకు ఒక నివేదికను సమర్పిస్తూ "బ్లిట్జ్" పత్రిక సంపాదకుడు శ్రీ ఆర్. కె. కరంజియాను సభకు హాజరువరచి ఒక హెచ్చరికను చేయాలని సిఫార్సు చేసింది.

న్యూఢిల్లీ విలేకరి శ్రీ ఎ. రాఘవన్‌కు ఇచ్చిన లోకసభ గ్యాలరీ కార్డును, సెంట్రల్ హాల్ పాసును రద్దుచేసి ఆయన లోకసభను క్షమార్పణ కోరేవరకు వాటిని ఇవ్వకూడదని కమిటీ సిఫార్సు చేసింది.

రక్షణ మంత్రిపై శ్రీ ఆచార్య కృపలానీ చేసిన ఆరోపణలపై ఆ పత్రికలో కొన్ని వ్యాఖ్యలు ప్రచురించడంతో ఈ సమస్య తలఎత్తింది.

పి. యస్. పి. సభ్యులు శ్రీ కుశ్వంత్ రాయ్, శ్రీ నాథ్‌పాయ్‌లు ఈ విషయాన్ని లోకసభ గత సమావేశంలో ప్రస్తావించి హక్కుల కమిటీకి నివేదించారు.

ప్రభుత్వోద్యోగులలో సామర్థ్యం పెంపుదల

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 11—ప్రణాళికాంశాలను చురుకుగాను, సకాలంలోను అమలు జరపాలన్న సూత్రాన్ని ఆధారంచేసికొని ప్రభుత్వంలోని వివిధ స్థాయిలలో సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించడానికి ఇండియా ప్రభుత్వం పెక్కు నిర్ణయాలు తీసికొన్నది.

ఆర్థిక సంబంధమైన అత్యాయిషీ విషయంలో ప్రస్తుత విధానాన్ని పునర్నిర్మించడం, కార్యక్రమాలను, విధానాలను అమలు జరపడంతో సంబంధంగల నాణారికాదుల బాధ్యతను హెచ్చించడం, విధానాలను, పనిని సూక్ష్మీకరించడం, ప్రణాళికాంశాలపట్ల ప్రత్యేక శ్రద్ధవహించడం ఈ నిర్ణయాలలో వున్నవి

ఈ లక్ష్యాలను ఆచరణలో పెట్టడానికి నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలతో కూడిన ఒక ప్రకటనను ప్రధాని నెహ్రూ నిన్న లోకసభ ముందుంచారు.

ఉప్పు పన్ను చట్టం సవరణ బిల్లు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 — ఉప్పు పన్ను (సవరణ) బిల్లును లోకసభ నిన్న ఆమోదించింది.

ప్రభుత్వ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అయ్యే ఉప్పుపైనున్నపన్నుపైయేటు ఉత్పత్తిదారులపై పన్నుతో సమాన స్థాయికి తగ్గించడానికై ఈ బిల్లును ఉద్దేశించారు.

ఈ ప్రకారం నలభై కిలోగ్రాములకు 14 నయాపైసలుపన్ను వుంటుంది. ఇప్పుడు స్టాండర్డు మణుగుకు ప్రయివేటు ఉత్పత్తిదారులు రెండణాలు పన్ను చెల్లించగా ప్రభుత్వ ఫ్యాక్టరీలు మూడున్నర అణాలు చెల్లిస్తున్నవి.

బిల్లును ప్రతిపాదించిన వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో, చర్చకు సమాధానమిచ్చిన పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయి షాలు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, ప్రభుత్వానికి చెందిన ఉప్పుఉత్పత్తి సంస్థలు ప్రభుత్వ శాఖద్వారా నిర్వహించబడిన సమయంలో అవి ఖర్చులను భర్తీచేసుకొనడానికి వీలుగా ఎక్కువ రేట్లు విధించడమైనదని, ఇప్పుడు ఈ సంస్థలను కంపెనీ నిర్వహణ రూపంలోకి తెచ్చినందున అదనపు పన్నులు వుంచడం సమర్థనీయం కాదని తెలిపారు.

హిందూ సదస్సు

కాంగ్రెసువాదులే మొదట ప్రతిపాదించినట్టు హిందూ మహాసభ కార్యదర్శి ప్రకటన

లక్నో, ఆగస్టు 11—కొందరు కాంగ్రెసు పార్టీవారే తమ వ్యక్తిగత హోదాలో హిందూ సదస్సు జరపాలని మొదటగా ప్రతిపాదించారని, అఖిలభారత హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ బిషన్ చంద్రసేట్ నిన్న ఒక పత్రికావిలేకరుల సమావేశంలో చెప్పారు.

తగినంతమంది ఇతరపార్టీల సభ్యులు వచ్చేనెల ఈ సదస్సు జరపడానికి సుముఖులగా నున్నప్పటికి, ఆయా పార్టీల క్రమశిక్షణ ననుసరించి, సదస్సు ప్రాముఖ్యాన్ని గురించి నమోదు వహించారని ఆయన తెలిపారు.

అన్ని రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, విద్యాసంస్థలలోని ప్రముఖ వ్యక్తులను ఈ సదస్సులో పాల్గొనడానికి ఆహ్వానించగలమని, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాలనుంచి ప్రోత్సాహపూర్వకమైన లేఖలు వస్తున్నాయని కూడా ఆయన తెలియజేశారు.

పాకిస్తాన్‌లో హిందువుల భద్రత, రక్షణ సంధుల విషయమై ఇండియా ప్రభుత్వ విదేశాంగ విధానం, దేశ పారిశ్రామికాభివృద్ధి మొదలైన విషయాలను ఈ సదస్సు చర్చించగలదని ఆయన అన్నారు.

విజయవాడ లోకసభసీటు

విజయవాడ, ఆగస్టు 11 — విజయవాడ లోకసభ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థిత్వానికై శ్రీ యర్లగడ్డపాటి రామబ్రహ్మం దరఖాస్తు దాఖలు చేశారు. శ్రీ రామబ్రహ్మం ఆంధ్రప్రదేశ్ మోటారు కాంగ్రెస్ కార్యదర్శి.

స్టాంపుల సేకరణ

ఈశీర్షిక "బాలజ్యోతి"లో ఒక భాగంగా వచ్చే మంగళవారంనాడు కాక, రేపు "ఆదివారం అనుబంధం" లోనే చెలువడుతుంది.

—ఎడిటర్ "ఆంధ్రజ్యోతి".

పంజాబీ సుబా ఆందోళన

పత్రికా ప్రచురణలపై నిషేధం ఉత్తర్వు సవరణ

చండీఘర్, ఆగస్టు 11 — పంజాబీ సుబాకు, పంజాబు విభజనకు, భాషా వివాదాలకు, నిరాహారదీక్షలకు సంబంధించిన వార్తలను, వ్యాసాలను రాష్ట్రంలోని వార్తా పత్రికలు ప్రచురించరాదని ఆగస్టు 4 వ తేదీన చేసిన ఉత్తర్వును పంజాబ్ ప్రభుత్వం నిన్న సవరించింది. 1956 వార్తా పత్రికల చట్టం క్రింద పంజాబ్ ప్రభుత్వం ఆ ఉత్తర్వును చేసింది.

విన్నర్వాతి విడుదలయిన అధికార ప్రకటనలో ఇలా వుంది : "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసేవిధాన ప్రకటనలు, ప్రభుత్వ ప్రతినిధులుచేసే పత్రికా ప్రకటనలు, భారత ప్రధాని, కేంద్రరాష్ట్ర మంత్రులుచేసే ప్రసంగాల ప్రచురణకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఉత్తర్వు వర్తించదు."

ప్రధాని నెహ్రూతో దర్బారాసింగ్ భేటీ

తారాసింగ్ దీక్షపై

న్యూఢిల్లీ, ఆగస్టు 11 — పంజాబ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సర్దార్ దర్బారా సింగ్, పాటియాలా మహారాజా నిన్న ఇక్కడ ప్రధాని నెహ్రూను వేర్వేరుగా కలుసుకున్నారు.

మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్షను గురించి పంజాబ్‌లో రాజకీయ పరిస్థితిని గురించి వారిరువురూ ప్రధానితో చర్చించారట.

పాటియాలా మహారాజు గత సోమవారం నాడు మాస్టర్ తారాసింగ్‌ను అమృతసర్‌లో కలుసుకొని, నిరాహారదీక్షనిర్ణయాన్ని విరమించుకోవలసిందిగా అభ్యర్థించారని తెలుస్తున్నది.

నిరశనదీక్షకు గురుద్వారా వినియోగం

న్యాయ విచారణ సంఘంచే ఇంజక్షన్ ఉత్తరువు

అమృతసర్, ఆగస్టు 11—శ్రీ దర్బార్ సాహెబ్ గురుద్వార్ ఆవరణలోగాని, మరే ఇతర శిఖ్ఖు గురుద్వార్‌లలోగాని మాస్టర్ తారాసింగ్ ఆగస్టు 22 వ తేదీవరకు నిరశన దీక్ష ప్రారంభించడాన్ని నిషేధిస్తూ శిఖ్ఖు గురుద్వారాల న్యాయవిచారణ సంఘం సభ్యులు ముగ్గురిలో ఇద్దరు వేరు ఇంజక్షన్ ఉత్తరువులు జారీచేశారు.

పంజాబీసుబా నిర్మాణానికై ఆగస్టు 15 వ తేదీనుంచి స్వర్ణాలయంలో అమరణ నిరాహార దీక్ష వహించాలని తారాసింగ్ నిర్ణయించారు.

శిఖ్ఖు గురుద్వారాల చట్టంలోని 142 వ సెక్షన్‌కింద ప్రధాన దరఖాస్తుపై నిర్ణయం జరిగేవరకు ఎందువల్ల తాత్కాలికపు ఇంజక్షన్ ఇవ్వరాదో తెలుపవలసినదిగా కోరుతూ ఈ కమిషన్ తారాసింగ్‌కు నోటీసుకూడా ఇచ్చింది.

ఆగస్టు 22 వ తేదీకి ఈ కేసు విచారణ వాయిదా పడింది.

వ్యవసాయ కార్మికులకు భూమి పంపిణీ

రాష్ట్రప్రభుత్వాలకు ప్లానింగ్ కమిషన్ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 11—కేంద్ర వ్యవసాయ కార్మిక వలసహోనంపు సిఫారసులను అనుసరించి వ్యవసాయ కార్మికులకు భూమిని పంచడానికి వత్తర చర్యలు తీసుకొనవలసిందిగా ప్లానింగ్ కమిషన్ రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశాలు పంపించిందని ప్లానింగ్ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నిన్న లోకసభలో తెలియచేశారు.

తృతీయ ప్రణాళికాకాలంలో 50 లక్షల ఎకరాలను ఏడులక్షల వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పంపిణీ చేయాలని ఆ సంఘం సంఘం సిఫారసు చేసిందని మంత్రి వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన కార్యక్రమాలకు సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం 80 కోట్ల రూపాయలను కేటాయించిందని ఆయన సభలో వెల్లడించారు.

రాజకీయ రహితంగా, నిష్పక్షపాతంగా భూమిని పంచడానికి ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకొన్నదో తెలియచేయాలని ఆచార్య రంగా కోరారు.

ఈభూమి పంచకానికి రాష్ట్రాల స్థాయిలో సలహాసంఘాలు వుంటాయని శ్రీ మిశ్రా చెప్పారు. ఈ భూములను రాజకీయాలతో సంబంధంలేని కరెక్టర్లు, జిల్లామేజిస్ట్రేట్‌లు పంచుతారని కూడా ఆయన వివరించారు.

న్యూస్ ప్రింట్ దిగుమతి

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11— న్యూస్ ప్రింట్ దిగుమతికి ఏర్పాట్లు పూర్తి అయినందున ఇక న్యూస్‌ప్రింట్ కొరతను గురించి ఆందోళన చెందవలసిన పనిలేదని నిన్న లోకసభలో వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో చెప్పారు.

శ్రీ జినచంద్రన్, మరి కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా, న్యూస్ ప్రింట్ కొరతను, తత్ఫలితంగా పత్రికలు ఎదుర్కొంటున్న నష్టాన్ని ప్రభుత్వం గుర్తించిందని శ్రీ కనుంగో వివరపరిచారు.

స్వామి రంగనాథానంద

న్యూఢిల్లీ, ఆగస్టు 11— న్యూఢిల్లీలోని రామకృష్ణమిషన్ కార్యదర్శి స్వామి రంగనాథానంద యూరప్‌లోని వివిధ దేశాలలో నాలుగు నెలలపాటు పర్యటన జరిపి నేడిక్కడికి తిరిగి వచ్చారు.

సాంకేతిక పరిశోధన, సంస్కృతి వ్యవహారాల కేంద్ర మంత్రిత్వ శాఖవారు ఈ పర్యటనను ఏర్పాటు చేశారు.

స్వామి రంగనాథానంద, ఆయన పర్యటన జరిపిన దేశాలలో, భారతీయ తత్వశాస్త్రం, నాగరికత, సంస్కృతి మొదలైన విషయాలపై అనేక ఉపన్యాసా లిచ్చారు.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.